RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -191 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 6 మే 2025

## వర్షాలతో పంట నష్టపోయిన

# రైతులకు పరిహారం..!

### అకాల వర్షాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

- పిడుగుపాటు బాధిత కుటుంబాలకూ
- వెంటనే నష్టాన్ని అంచనా వేయండి
- పలు జిల్లాలకు ఇంకా వర్షసూచన
- ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు
- అధికారులు మానవత్వంతో వ్యవహరించాలి
- సాంకేతికతతో ముందస్తు సూచనలు
- ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిందే



**అమరావతి, మే 05, ఆంధ్ర ప్రగతి -**
అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగళ్లతో పంట నష్టపోయిన రైతులకు మంగళవారం సాయంత్రంలోగా పరిహారం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి, నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. పిడుగుపాటు కారణంగా చనిపోయిన 10 మంది బాధితుల కుటుంబాలకు కూడా తక్షణమే పరిహారం అందించాలన్నారు. రాష్ట్రంలో గత రెండురోజులు కురిసిన అకాలవర్షాలపై సోమవారం అమరావతి సచివాలయంలో వ్యవసాయ, ఉద్యాన, విపత్తుల నిర్వహణ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో పంట, ప్రాణ నష్టం గురించి అధికారులను అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. జిల్లాల్లో పరిస్థితులను కలెక్టర్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇంకా వర్షసూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజల్ని అప్రమత్తం చేయాలని, ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిడుగులు పడే సమయాల్లో ప్రజల సెల్ ఫోన్లకు హెచ్చరిక సందేశాలు పంపాలన్నారు. సందేశం వెళ్లని పరిస్థితుల్లో దగ్గరగా ఉన్న అధికారులు వెళ్లి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. ప్రాథమిక అంచనా ప్రకారం వర్షాలతో రాష్ట్రంలో 2,224హెక్టార్లలో వరి, మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

మిగతా 2లో

# మాక్ డ్రిల్స్ నిర్వహించండి

- రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచన
- పహల్గామ్ దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం
- భద్రతా సంసిద్ధతను సమీక్షించాలని రాష్ట్రాలకు సూచన
- పౌరులకు అత్యవసర స్పందనపై అవగాహన కల్పించాలని స్పష్టీకరణ



పహల్గామ్‌లో ఇటీవల చోటు చేసుకున్న ఉగ్రవాద దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా భద్రతా సంసిద్ధతను సమీక్షించి, పటిష్టం చేసే దిశగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాలని సూచించింది. భద్రతా పరమైన సంసిద్ధతను పరీక్షించేందుకు వీలుగా ఈ బుధవారం ప్రత్యేకంగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కేంద్రం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక సూచనలు జారీ చేసింది. అంతేకాకుండా, ఈ మాక్ డ్రిల్స్ సందర్భంగా భద్రతా సన్నద్ధతపై సాధారణ పౌరులకు కూడా అవగాహన కల్పించాలని కేంద్రం స్పష్టం చేసింది. ఏదైనా ఊహించని, అత్యవసర పరిస్థితి తలెత్తితే ఏ విధంగా స్పందించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై ప్రజలకు తెలియజేయాలని సూచించింది.

## సింహాచలం ఘటనలో ఏడుగురు అధికారులపై వేటు

- సింహాచలం ఆలయంలో గోడ కూలి ఏడుగురు మృతి
- ఈ ఘటనపై ప్రభుత్వ చర్యలు
- త్రిసభ్య కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యుల గుర్తింపు
- దేవాదాయ, పర్యాటక శాఖలకు చెందిన 7 అధికారుల సస్పెన్షన్
- కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశం




2లో

## ఎలక్ట్రానిక్స్, ఎనర్జీ రంగాల్లో

# యువతకు ఉపాధి

### ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ఏపీ ప్రభుత్వం ఒప్పందం -ఐటిశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి,మే 05, ఆంధ్ర ప్రగతి -**
ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంఅని ఐటిశాఖ మంతరి లోకేశ్ అన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో 9వేల మంది యువతకు ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ ఇస్తుంది. శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ సుమారు రూ.5 కోట్లు- ఖర్చుచేయనుంది. మంగళగిరిలో రూ.15 కోట్లతో ఎలక్ట్రిక్ సెంటర్ ఏర్పాటు-కు ష్నైడర్ అంగీకారం తెలిపింది. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే




లక్ష్యంగా విద్య, ఐటీ-, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందు పుచ్చుకునేందుకుమిగతాది 2లో...

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు నష్టపోయారు

: జగన్

- వర్షాలపై సమాచారం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్న మాజీ సీఎం
- అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పరామర్శించాలని పార్టీ నేతలకు సూచన
- రైతులకు పరిహారం చెల్లించాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయం



2లో

## తెలంగాణ రూపురేఖలు

# మార్చేస్తాం..



### రూ. 2 లక్షల కోట్ల హైవే ప్రాజెక్టులు: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

### తెలంగాణలో రూ.2 లక్షల కోట్ల హైవే పనులు: గడ్కరీ

**మే 05, ఆంధ్ర ప్రగతి -**
రాబోయే మూడు, నాలుగేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ. 2 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం ప్రకటించారు. ఈ భారీ ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు సంపూర్ణంగా మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో రూ. 3,900 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

మిగతా 2లో

## భారత్, శ్రీలంక ప్రభుత్వాలు సామరస్యంగా

# పరిష్కరించుకోవాలి

- తమిళనాడు మత్స్యకారుల ఘటనలపై పవన్ ఆందోళన
- సమస్య పరిష్కారానికి భారత్, శ్రీలంక ప్రభుత్వాలు చర్చలు జరపాలని సూచన
- మోదీ, చంద్రబాబుతో కలిసి అమరావతిని అభివృద్ధి చేస్తామని వెల్లడి



**అమరావతి,మే 05, ఆంధ్ర ప్రగతి -**
బంగాళాఖాతంలో ఇటీవల తమిళనాడుకు చెందిన 24 మంది మత్స్యకారులు శ్రీలంక అధికారుల వల్ల ఇబ్బందులకు గురైన ఘటనలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నాగపట్నం జిల్లా మత్స్యకారులు గాయపడటం బాధాకరమని పేర్కొన్నారు. భారత్, శ్రీలంక మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, తరచూ పునరావృతమవుతున్న ఈ తరహా ఘటనలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మిగతాది 2లో...

# సింహాచలం ఘటనలో ఏడుగురు అధికారులపై వేటు

అమరావతి,**మే 05, ఆంధ్ర ప్రగతి -**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఇటీవల గోడ కూలిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈ దుర్ఘటనపై విచారణ జరిపిన త్రిసభ్య కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలిన ఏడుగురు అధికారులను సస్పెండ్ చేసింది. అదే సమయంలో, నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ను బ్లాక్‌లిస్టులో పెట్టడంతో పాటు, అతనిపై, మరో ఇద్దరు అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిపోవడంతో ఏడుగురు భక్తులు మరణించడం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఘటనకు గల కారణాలను, బాధ్యులను గుర్తించేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని నియమించింది. ఈ కమిటీ క్షుణ్ణంగా విచారణ జరిపి, ప్రభుత్వానికి తమ నివేదికను అందజేసింది. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసినట్లు సమాచారం.కమిటీ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం, బాధ్యులపై తక్షణ చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో దేవాదాయ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ)కు చెందిన ఏడుగురు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సస్పెన్షన్‌కు గురైన వారిలో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) కె. సుబ్బారావు, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) శ్రీనివాసరావు, ఏపీటీడీసీ ఈఈ రమణ, డిప్యూటీ ఈఈలు కె.ఎస్.ఎన్. మూర్తి, స్వామి, ఏపీటీడీసీ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) పి.మదన్, ఆలయం జూనియర్ ఇంజనీర్ (జేఈ) కె.బాబ్జీ ఉన్నారు.వీరితో పాటు, నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ను కూడా పూర్తిగా బాధ్యుడిని చేస్తూ, అతడిని బ్లాక్‌లిస్టులో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా, సదరు కాంట్రాక్టర్ తో పాటు, నిర్లక్ష్యానికి బాధ్యులైన ఇద్దరు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కూడా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ చర్యల ద్వారా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.ఐ

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు నష్టపోయారు: జగన్

అమరావతి,**మే 05, ఆంధ్ర ప్రగతి -**
ఆంధ్రప్రదేశ్ లో కురుస్తున్న అకాల వర్షాలకు అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో చేతికి వచ్చిన పంట నీటిపాలైందని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పండ్ల తోటలకూ తీవ్ర నష్టం వాటిల్లింది. దీనిపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులు నష్టపోయారని మండిపడ్డారు. వర్షాలపై ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ ప్రభుత్వం సరైన చర్యలు చేపట్టలేదని, రైతులను గాలికి వదిలేసిందని విమర్శించారు.ధాన్యం సేకరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఖరీఫ్‌లో వాతావరణం అనుకూలించక అంతంత మాత్రంగానే దిగుబడి రాగా.. గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టపోయారని, ఇప్పుడు చేతికి వచ్చిన పంట నీటిపాలవడంతో నష్టాల్లో కూరుకుపోయారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై వైసీపీ నేతలతో జగన్ తాడేపల్లి నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పంట నష్టపోయిన రైతులను పరామర్శించాలని పార్టీ నేతలకు సూచించారు. పరిహారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని జగన్ నిర్ణయించారు.

## ఎలక్ట్రానిక్స్, ఎనర్జీ రంగాల్లో యువతకు ఉపాది

(మొదటి పేజీ తరువాయి)
ప్రతిభావంతులైన బృందాలను తయారు చేయడమే ఈ ఒప్పందం లక్ష్యం. దీని ప్రకారం ప్రభుత్వ ఐటీఐలు, పాలి–టె–క్నిక్ కళాశాలలు, ఎన్ఏసీ శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన –ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా అనంతపురంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు–కు ముందుకొచ్చింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలట్ ప్రాజెక్టు చేపట్టనుంది. మరోవైపు అడ్వాన్స్‌డ్ కోర్సుల్లో శిక్షణ కోసం ఒరాకిల్‌తో ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఒరాకిల్ మై లెర్న్ ఎ÷–లాట్‌ఫామ్ ద్వారా మూడేళ్లలో 4లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈమేరకు మంత్రి లోకేశ్ సమక్షంలో ఒరాకిల్, ఏపీఎస్ఎస్‌డీసీ మధ్య ఎంవోయూ కుదిరింది.

# కర్ణుడి చావుకు వంద కారణాలు

### మా ఓటమికీ అలాంటి కారణాలే

### మాజీమంత్రి బొత్స సంచలన వ్యాఖ్యలు

అమరావతి,**మే 05, ఆంధ్ర ప్రగతి -**



2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓటమిపై ఆ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణుడు చావుకి వందకారణాలు అన్నట్టు–.. వైసీపీ పార్టీ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసింది ఏమీ లేదని, లక్ష 50 వేల కోట్ల రూపాయలు అప్పు తప్ప అని విమర్శించారు. ప్రధాని మోడీ అమరావతికి ఎందుకు వచ్చారు, అమరావతిలో ఇప్పటివరకు ఏమి చేశారు, ఏమి చేస్తారో ముఖ్యమంత్రి చెంద్రబాబు సమాధానం చెప్పాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. నేడు అనకాపల్లిలో జిల్లా వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. కర్ణుడు చావుకి వంద కారణాలు అన్నట్టు–, వైసీపీ పార్టీ ఓటమికి చాలా కారణాలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసింది ఏమీ లేదు, లక్ష 50 వేల కోట్ల రూపాయలు అప్పు తప్ప. ప్రధాని మోడీ అమరావతికి ఎందుకు వచ్చారు, అమరావతిలో ఇప్పటివరకు ఏమి చేశారు, ఏమి చేస్తారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ప్రధాని శంకుస్థాపన చేసిన వైజాగ్ రైల్వే జోన్ ఏది, రైల్వే జోన్ పనులు ఏమైనా అసలు ప్రారంభించారా?. వైజాగ్‌లో ఏకరా భూమి 99 పైసలకు ధారపోశారు. సింహాచలంలో ఏడుగురు మరణానికి ఎవరు కారణం, అవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే' అని బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. సంక్షేమం, అభివృద్ధిని వైఎస్ జగన్ రెండు కళ్లుగా చూశారు. సీఎం చంద్రబాబు తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేశారు. కూటమి 11 నెలల పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమి లేదు. రాష్ట్రానికి ఏం మేలు జరిగిందో ప్రజలు గమనించాలి. మూడు టీ–వీ ఛానళ్లు, మూడు పేపర్లతో చంద్రబాబు పబ్బం గడుపుకుంటున్నారు' అని బొత్స సత్యనారాయణ విమర్శించారు. అనకాపల్లిలో జిల్లా వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో గుడివాడ్ అమర్ నాథ్, బూడి ముత్యాల నాయుడు, కన్నబాబు, వరుదు కల్యాణి, శోభ హైమావతి తదితరులు హాజరయ్యారు.

-----

# మహిళా ఉద్యోగులకు శుభవార్త

### ప్రసూతి సెలవులు 180కి పెంపు



అమరావతి,**మే 05, ఆంధ్ర ప్రగతి -**): మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వివాహిత మహిళలకు ఇచ్చే మెటర్నిటీ లివ్ లను చంద్రబాబు సర్కార్ పొడగించింది. మెటర్నిటీ–లివ్‌లను 120 నుంచి 180కి పెంచింది. అంతేకాదు ఇద్దరు పిల్లకు మాత్రమే లివ్‌లు వర్తింపు అనే నిబంధనను కూడా ప్రభుత్వం తొలగించింది. మెటర్నిటీ– లివ్‌లను 180 రోజులకు పెంచుతూ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుకోగా.. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మహిళా ప్రభుత్వ ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళా ఉద్యోగుల సమస్యలపై ఫోకస్ పెడతామని ఎన్నికల సమయంలో నేతలు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకోగా.. తాజాగా మెటర్నిటీ– లివ్‌లను పొడగించింది. ఆంధప్రదేశ్ రాష్ట్రంలో మహిళా ఉద్యోగులకు మెటర్నిటీ–లివ్‌లు 120 రోజులు ఇస్తున్నారు. ఇక నుంచి కేంద్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు ఇస్తున్న తరహాలోనే 180 రోజులు ఇవ్వనున్నారు. అంతేకాదు ఇక నుంచి ఎంతమంది పిల్లల్ని కన్నా.. మెటర్నిటీ– లివ్‌లు మాత్రం యథావిథిగా వర్తింస్తాయి. మహిళా ఉద్యోగుల వృత్తి, వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

# భారత్, శ్రీలంక ప్రభుత్వాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)
ఈ విషయంలో తక్షణం జోక్యం చేసుకోవాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. ఇరు దేశాల ప్రభుత్వాలు నిర్మాణాత్మక చర్చలు జరిపి, మత్స్యకారుల భద్రతకు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ విమర్శించడం, ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలకు ఏపీ బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్ ఇవ్వడం తెలిసిందే.

**ఏపీకి అమరావతే ఏకైక, శాశ్వత రాజధాని**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా నిలుస్తుందని పవన్ స్పష్టం చేశారు. ఇది కేవలం కాంక్రీట్ నిర్మాణాల సముదాయం కాదని, ప్రజాస్వామ్యానికి, జవాబుదారీతనానికి, న్యాయానికి ప్రతీకగా ఉంటుందని ఆయన అన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను కొనియాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు సహకారంతో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లే అవసరం లేకుండా అమరావతే ఉపాధి అవకాశాల కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.
గత ఐదేళ్లలో రాజధాని రైతులు తీవ్రంగా నష్టపోయారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. 29 వేలకు పైగా రైతులు 34 వేల ఎకరాలకు పైగా భూములను త్యాగం చేస్తే, గత ప్రభుత్వం వారి త్యాగాలను అవమానించిందని మండిపడ్డారు. రైతులు రోడ్లపైకి వచ్చి ముళ్ల కంచెల మధ్య ఆందోళనలు చేయాల్సి వచ్చిందని, లాఠీ దెబ్బలు తిని, కేసులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఎంతోమంది రైతులు ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. ఆనాడు రైతులు పడ్డ కష్టాలను ప్రధాని దృష్టికి తీసుకెళతామని, అమరావతే రాజధానిగా ఉంటుందని తాను హామీ ఇచ్చానని, నేడు ఆ మాట నిలబెట్టుకుంటున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం

(మొదటి పేజీ తరువాయి)
పశ్చిమగోదావరి జిల్లాలో 15 మండలాల్లో 1,033 హెక్టార్లు, నంద్యాల జిల్లాలో 641, కాకినాడ జిల్లాలో 530, శ్రీసత్యసాయి జిల్లాలో 20 హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు చెప్పారు. అలాగే అరటి, బొప్పాయి, మామిడి, తదితర ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. కృష్ణా, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమగోదావరి జిల్లాల్లో మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్లు వివరించారు. పిడుగుపాటుకు తిరుపతి జిల్లాలో నలుగురు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో ఇద్దరు చొప్పున, ఏలూరు, నెల్లూరు జిల్లాల్లో ఒక్కొక్కరు మృతి చెందినట్లు చెప్పారు.రబీ సీజన్‌లో 30లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పౌర సరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్‌గౌర్ సీఎంకు వివరించారు. ఇప్పటికే 13లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. వర్షాలకు రంగు మారిన ధాన్యం కొనుగోలుకు కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీనిపై చంద్రబాబు మాట్లాడుతూ.. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయాల్సిందేనని గట్టిగా చెప్పారు. అవసరమైతే కేంద్రంతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏ ఒక్క రైతు నుంచి కూడా ధాన్యం కొనలేదన్న మాట రాకూడదని స్పష్టం చేశారు. కాగా, రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎస‌లోని అవేర్ విభాగం, విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణంపై ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామని చెప్పారు. కలెక్టర్లందరూ ఇందుకు అనుగుణంగా ఆయా జిల్లాల్లో విపత్తు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతికత ఉందని, వీటిని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. వర్షాలకు పలు జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించడంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది చేసిన కృషిని సీఎం అభినందించారు.అకాల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పంట నష్టపోయిన రైతులకు రానున్న రోజుల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా తగిన సూచనలు ఇవ్వాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు.

# అన్నదాత సుఖీభవ పథకం కౌలు రైతులకు విస్తరణ

### ప్రతి అర్హులైన రైతు కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సాయం

### మూడు విడతల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ

అమరావతి,**మే 05, ఆంధ్ర ప్రగతి -**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల సంక్షేమం దిశగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భూ యాజమాన్య హక్కు లేకున్నా, ఇతరుల భూములను కౌలుకు తీసుకుని సేద్యం చేస్తున్న కౌలు రైతులకు కూడా ఆర్థిక భరోసా కల్పించాలని సంకల్పించింది. ఇప్పటికే అమలులో ఉన్న 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని కౌలు రైతులకు సైతం వర్తింపజేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పథకం కింద అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ. 20,000 ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది.
ఈ మొత్తాన్ని మూడు విడతలుగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద అందించే రూ. 6 వేలతో కలిపి ఈ మొత్తం రూ. 20,000 అందజేయనున్నారు. ఈ పథకం కింద అటవీ భూములపై హక్కు పత్రాలు (ఆర్ఓఎఫ్ఆర్) కలిగిన రైతులను కూడా అర్హులుగా గుర్తించనున్నారు.



ఈ పథకం అమలు కోసం క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల సహాయకులు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని కౌలు రైతులు, ఆర్ఓఎఫ్ఆర్ రైతుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హుల జాబితాలను సిద్ధం చేయాలని సూచించింది. ఇలా ధ్రువీకరించిన జాబితాలను మే 20వ తేదీలోగా 'అన్నదాత సుఖీభవ' అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని స్పష్టం చేసింది.ఈ పథకం అమలులో కుటుంబాన్ని (భర్త, భార్య, మైనర్ పిల్లలు) ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. కుటుంబంలోని పిల్లలకు వివాహమైతే వారిని ప్రత్యేక యూనిట్‌గా గుర్తిస్తారు. వ్యవసాయం, ఉద్యాన పంటలు, పట్టు పరిశ్రమకు సంబంధించిన పంటలు సాగు చేసే వారందరికీ ఈ పథకం వర్తిస్తుంది.
అయితే, ఈ పథకానికి కొన్ని వర్గాలను మినహాయిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారు, గతంలో లేదా ప్రస్తుతం రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు, వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్టులు వంటి వృత్తి నిపుణులు, గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయపు పన్ను చెల్లించిన వారు ఈ పథకానికి అర్హులు కారని ప్రభుత్వం తేల్చి చెప్పింది.

# తెలంగాణ రూపురేఖలు మార్చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)
ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు రూ. లక్ష కోట్ల విలువైన కొత్త గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే హైవే ప్రాజెక్టుల పనులు చురుకుగా సాగుతున్నాయని గడ్కరీ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గణనీయంగా పుంజుకుంటుందని, యువతకు ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని, రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. రద్దీ తగ్గడం, తక్కువ ఖర్చుతో ప్రయాణం సాధ్యపడటం, లాజిస్టిక్స్ సామర్థ్యం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని, తద్వారా రాష్ట్ర మౌలిక సదుపాయాల రంగంలో ఇదో కీలక ముందడుగు అవుతుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని గడ్కరీ స్పష్టం చేశారు.
2014లో తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించే నాటికి తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు 2,511 కిలోమీటర్లు ఉండగా, ప్రస్తుతం అది దాదాపు రెట్టింపై 5,000 కిలోమీటర్లకు చేరిందని గడ్కరీ గుర్తుచేశారు. "తెలంగాణలో ఇప్పటికే రూ. 1.5 లక్షల కోట్ల పనులు పూర్తిచేశాం. కానీ ఇది ఆరంభం మాత్రమే. రాబోయే 3–4 ఏళ్లలో మరో రూ. 2 లక్షల కోట్ల విలువైన పనులు చేపడతాం. ఇవి కచ్చితంగా తెలంగాణ రూపురేఖలను మారుస్తాయని నేను విశ్వసిస్తున్నాను," అని ఆయన అన్నారు.
రాష్ట్రంలో చేపట్టిన కొన్ని కీలక గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్టుల వివరాలను గడ్కరీ తెలియజేశారు:
ఇండోర్–హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌వే: రూ. 17,000 కోట్లతో 770 కి.మీ.ల ఈ ప్రాజెక్టులో తెలంగాణ పరిధిలో 136 కి.మీ. ఉంటుంది. రాష్ట్రంలోని పనులకు (రూ. 4,500 కోట్లు) నూరు శాతం అనుమతులు పూర్తయ్యాయని, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల గుండా వెళ్లే ఈ మార్గం మార్చి 2026 నాటికి పూర్తవుతుందని తెలిపారు. దీనివల్ల ఇండోర్–హైదరాబాద్ ప్రయాణ సమయం 20 గంటల నుంచి 10 గంటలకు తగ్గుతుంది.సూరత్–చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే: 1,100 కి.మీ.ల ఈ మార్గం తెలంగాణ మీదుగా కూడా వెళ్తుందని, ఇది ఉత్తర–దక్షిణాలను కలుపుతూ కశ్మీర్ నుంచి కన్యాకుమారి కలను నెరవేరుస్తుందని అన్నారు. వచ్చే ఏడాది ఇది



పూర్తవుతుందని, తెలంగాణలో 78 కి.మీ. మేర (పొరుగున ఉన్న కర్నూలును కలుపుతూ) ఉంటుందని చెప్పారు. దీనివల్ల సూరత్–చెన్నై మధ్య దూరం 300 కి.మీ., ప్రయాణ సమయం 28 గంటల నుంచి 17 గంటలకు తగ్గుతుంది.సూర్యాపేట–దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే: హైదరాబాద్–విశాఖపట్నం కారిడార్‌లో భాగంగా రూ. 8,000 కోట్లతో 221 కి.మీ.ల ఈ ప్రాజెక్టును చేపట్టారు. ఇందులో 164 కి.మీ. తెలంగాణలోని సూర్యాపేట, ఖమ్మం జిల్లాల గుండా వెళు ్తంది. దీనితో హైదరాబాద్–విశాఖ ప్రయాణ సమయం 12 గంటల నుంచి 6 గంటలకు తగ్గుతుంది.
నాగ్‌పూర్–విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వే: రూ. 16,000 కోట్లతో 565 కి.మీ.ల ఈ ప్రాజెక్టులో 401 కి.మీ. (రూ. 13,328 కోట్లు) తెలంగాణలోనే ఉంటుంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల మీదుగా వెళ్లే ఈ మార్గం నాగ్‌పూర్–విజయవాడ మధ్య దూరాన్ని 175 కి.మీ., ప్రయాణ సమయాన్ని 13 గంటల నుంచి 6 గంటలకు తగ్గిస్తుంది. హైదరాబాద్–పనాజీ కారిడార్: రూ. 20,000 కోట్లతో 563 కి.మీ.ల ఈ ప్రాజెక్టులో 90 కి.మీ. తెలంగాణలోని మహబూబ్‌నగర్, జడ్చర్ల మీదుగా వెళ్లి జాతీయ రహదారి 44ను కలుస్తుంది. ఇది హైదరాబాద్–పనాజీ ప్రయాణ సమయాన్ని 15 గంటల నుంచి 7 గంటలకు తగ్గిస్తుంది. వీటితో పాటు భద్రాచలం, బాసర, మేడారం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానించనున్నట్లు తెలిపారు. జగిత్యాల–కరీంనగర్ హైవే విస్తరణ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులతో తెలంగాణ–మహారాష్ట్ర మధ్య రోడ్డు రవాణా మరింత సులభతరం కానుందని అన్నారు.కొమరం భీమ్ ఆసిఫాబాద్, పక్కనున్న జిల్లాల వెనుకబాటుతనాన్ని ప్రస్తావించిన గడ్కరీ, వాటి అభివృద్ధికి నీరు, విద్యుత్, రవాణా, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో (రైతుల ఆత్మహత్యలు అధికంగా ఉన్న చోట) తాను చేపట్టిన నీటి సంరక్షణ పనులను గుర్తుచేస్తూ, తెలంగాణలోని డ్యామ్‌లు, నీటి వనరుల పూడికను ఉచితంగా తీసి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంలో సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.
పర్యావరణ పరిరక్షణ, రవాణా ఖర్చు తగ్గింపు లక్ష్యంగా పెట్రోల్ వాహనాలకు బదులుగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యుత్ వాహనాల వినియోగం పెరిగితే రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో

# కనిపించని డిప్యూటీ సీఎం ఫోటో..?

- జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ప్రోటోకాల్ పాటించని రవాణా శాఖ అధికారులు.?

- డిటివో కార్యాలయంలో కనిపించని (డీసీఎం) డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో.
- నంద్యాల జనసేనకు ప్రాతినిధ్యం కరువైందా.?● అధికారులంతా బీజేపీ, టీడీపీకి వత్తాసు పలుకుతున్నారా.?
- రాజకీయంగా నంద్యాలలో జనసేనకు ప్రాతినిధ్యం లేదనడానికి ఇదే నిదర్శనమా.?

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 5:** జిల్లా కేంద్రంలోని రవాణా కార్యాలయంలోని అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం పైన సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. అధికారులంతా కేవలం భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీకి వత్తాసు పలుకుతున్నారా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.! నంద్యాలలోని జిల్లా ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో కేవలం ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటోలు పెట్టి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో పెట్టకపోవడం గమనార్హం. నంద్యాలలో జనసేనకు ఆదరణ కరువు అయ్యిందని










అనడానికి ఇది నిదర్శనమా..! లేక రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యమా.? అని పలువురు విమర్శిస్తున్నారు. నంద్యాలలో జనసేన పార్టీకి అనువైన నాయకులు, బలమైన అధినాయకత్వం లేకపోవడం, కేవలం పార్టీలో పిల్ల నాయకులు ఉండడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. పార్టీ కూటమిలో భాగంగా ఉన్నా ఇలా తమ అధినాయకుడికి అగౌరవంగా ఫోటోను పెట్టకపోవడం పట్ల అభిమానులు అధికారుల తీరు పై తమ వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. కనీసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో పెట్టకపోవడం రాజకీయంగా పలు విమర్శలకు దారి తీస్తుంది.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యల పరిష్కరించాలి.

### -మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు వినతిపత్రం ఇచ్చిన హెల్త్ ఆఫీసర్లు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 5:** గత ఎనిమిది రోజులుగా నంద్యాల బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ముందర రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి ఫరూక్ గారి ఆహ్వానం మేరకు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి వారి సమస్యలను వినతి పత్రం రూపంలో మంత్రి ఫరూక్ కు విన్నవించుకున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుండి గ్రామీణ ప్రాంతాలలోని ఉపకేంద్రాలలో బీఎస్సీ నర్సింగ్ పట్టభద్రులను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా నియమించారని గ్రామీణ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలతో ప్రజారోగ్య వ్యవస్థలను బలపరుస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గత వైఎస్ఆర్పి ప్రభుత్వం విస్మరించిందని ఆరు సంవత్సరాలుగా ఉద్యోగ భద్రత , ఆర్థిక భద్రత లేదని , జీతాల విషయంలో తీవ్ర నిరాశ వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఎదురైందన్నారు . గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలందరి సమస్యలను పరిష్కరిస్తున్న తరుణంలో మా సమస్యను కూడా పరిష్కరిస్తారని ఉద్దేశంతో మంత్రి ఫరూక్ ఆహ్వానం మేరకు కి వచ్చి




వారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగిందని వారు తెలిపారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నిన్న ప్రభుత్వ కార్యకలాపాల రిత్య ప్రభుత్వ ఆసుపత్రి వైపు వెళుతుండగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల రిలే నిరాహార దీక్షను చూడడం జరిగిందని వెంటనే మా సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవలసిందిగా కోరగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మంత్రి ఫరూక్ గారికి కలిసి మా సమస్యను విన్నవించుకుంటాం అని తెలపడంతో వెంటనే నేను స్పందిస్తూ సమస్యలను తెలుపవలసిందిగా తెలియజేయడం జరిగిందన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చి వారి సమస్యలను తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను పై అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , ఉర్దూ డిఐ అస్మద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:**
కార్మికులకు ఉద్యోగులకు ప్రజలకు నష్టం కలిగించే 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలని 2025 మే 20వ తేదీన జరుగు దేశవ్యాపిత కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నంద్యాల పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయం లో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసురత్నం అధ్యక్షతన సిఐటియు జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.నాగరాజు హాజరై మాట్లాడుతూ కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న 44 కార్మిక చట్టాలన్నీ బ్రిటీష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు, బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే పద్ధతిలో 44 కార్మిక చట్టాలను నాలుగు సివిల్ కోడ్ లు గా విభజించి కార్మికులను పెట్టుబడిదారుల కు, పారిశ్రామికవేత్తలకు కట్టు బానిసల్లాగా పని చేసే లాగా చేస్తున్నాయని పార్లమెంట్లో నామమాత్రంగా చర్చ కూడా జరపకుండా బిజెపి ప్రభుత్వం బిల్లుకు కాంగ్రెస్ టిడిపి వైఎస్ఆర్సిపి కూడా మద్దతు ఇచ్చాయని పార్లమెంట్లో వామపక్షాలు, డీఎంకే మాత్రమే వ్యతిరేకించాయని లేబర్ కోడ్స్ వల్ల కార్మిక వర్గానికి అన్యాయం జరిగితే సివిల్ కోర్టుల కు వెళ్ళే హక్కు కోల్పోతుందని కార్మికుల హక్కుల కాలా రాయడానికే లేబర్ కోడ్స్ తీసుకొస్తున్నారని లేబర్ కోడ్ లు అమలు జరిగితే వేతనాల చెల్లింపు చట్టం రద్దమవుతుందని, కనీస వేతనాలు చట్టం రద్దు, అవుతుందని బోనస్ చెల్లింపు చట్టం సమాన పనికి సమాన వేతన చట్టాలు రద్దు అవుతాయని అన్నారు. వీటన్నిటినీ నిర్వీర్యం




చేయడానికి బిజెపితో పాటు కార్పొరేట్ లు ఆదాని, అంబానీ రిలయన్స్, టాటా, బిర్లా లకు దాసోహం చేసేందుకే వారికి అనుకూలంగా లేబర్ కోడ్ లు తెచ్చిందని యావత్తు కార్మిక చట్టాల్లో సారాన్ని పిండి సారం లేని లేబర్ కోడ్స్ పిప్పిని మన ముందుకు తీసుకురావడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. గతంలో పార్లమెంట్లో తమకు ఉన్న మెజార్టీతో లేబర్ కోడ్ ల ను ఆమోదం ముద్ర వేసేందుకు ప్రయత్నం చేస్తూ ఉంటే పార్లమెంటు బయట కార్మిక సంఘాలుగా ప్రతి సంవత్సరం సమ్మెలు సాగిస్తుంనాయని జైలు బరో లాంటి భారీ పోరాటాలు సాగిస్తున్నామని ఫలితంగా ఇప్పటివరకు కేంద్రం వెనక్కు తగ్గవలసి వచ్చిందన్నారు. గత నాలుగేళ్లలో అమలు చేయలేక పోయింది ఇది కార్మిక వర్గ ఐక్య పోరాటంగానే చేసాము మరలా బిజెపి కేంద్ర ప్రభుత్వం తమ ప్రయత్నాలను ముమ్మరం చేసింది లేబర్ కోడ్ లు అమలు చేయటానికి రంగం సిద్ధం చేస్తుందని దీని అడ్డుకోవడానికి కార్మిక వర్గాన్ని నిరవధిక పోరాటాలకు సిద్ధం కావాలని లేబర్ కోడ్ ల కు వ్యతిరేకంగా జరిగే సమరశీల పోరాటాల్లో కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించేందుకు 2025 మే 20న సార్వత్రిక సమ్మెకు దేశవ్యాప్తంగా 10 కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఇందులో సిఐటియు,ఐ ఎన్ టి యు సి, ఎ ఐ టి సి, హెచ్ ఎం ఎస్, ఏ ఐ యు టి యు సి, టి యు సి సి, ఏ ఐ సి సి టి యు, ఎల్ పి ఎఫ్, యు టి యు సి, లాంటి దేశవ్యాప్త కార్మిక సంఘాలు ప్రతిష్టత్మకంగా తీసుకున్న ఈ సమ్మెను కార్మిక వర్గం ఐక్యంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కేఎండి గౌస్, ఎల్లయ్య, తిరుపతయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి లు వెన్న.బాలవెంకట్, డి.లక్ష్మణ్ ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.నాగమణి, జి.రమణ కుమారి, రాము నాయక్, వెంకట్ లింగం జిల్లా నాయకులు భాస్కర్, మధు , పద్మ, గోపాలకృష్ణ, పుష్పవతి తోపాటు జిల్లా వ్యాప్తంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కౌన్సిల్ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి జయంతి కి మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 5:** నంద్యాల జిల్లా నూనెపల్లె శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు మహా కుంభాభిషేక గట్టాభిషేక మహోత్సవం మే 5 నుండి 7 వ తేదీ వరకు జరుగును,ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా నూనెపల్లె శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయ కమిటీ వారు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సెక్రెటరీ కాలవ విజయ్ శేఖర్, యువజన సంగం అధ్యక్షులు మారం నాగరాజు, ప్రముఖ ఆర్యవైశ్య సంఘం నాయకులు పబ్బతి వేణు , సెక్రెటరీ గుబ్బ రజనీకాంత్, మారం శ్రీనివాసులు, మాలపాటి రఘు, సూరా నాగేంద్ర ,యువజన సంఘం సభ్యులు ఆహ్వానము ఇవ్వడం జరిగినది.

## మహా కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:**నంద్యాల జిల్లా నూనెపల్లె శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు మహా కుంభాభిషేక గట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి%ఖ% ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతాను దర్శించుకొని మహా కుంభాభిషేకం ౦ సహస్ర ఘట్టాభిషేకం లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నంద్యాల అభివృద్ధి చెందే విధంగా అమ్మవారు ఆశీర్వదించాలన్నారు. అనంతరం కమిటీ సభ్యులు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సెక్రెటరీ కాలవ విజయ్ శేఖర్, యువజన సంగం అధ్యక్షులు మారం నాగరాజు, ప్రముఖ ఆర్యవైశ్య సంఘం నాయకులు పబ్బతి వేణు, సెక్రెటరీ గుబ్బ రజనీకాంత్, మారం శ్రీనివాసులు , మాలపాటి రఘు , సూరా నాగేంద్ర , యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల నియోజకవర్గ కమిటీలను పూర్తి చేయాలి.

### -మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల టిడిపి అబ్జర్వర్ పోతురాజు రవికుమార్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మే 18 నాటికి రాష్ట్ర కమిటీలు మినహా మిగతా అన్ని కమిటీలను పూర్తిచేయాలని ఆదేశాలతో సోమవారం నాడు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో నంద్యాల తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ భేటీ అయ్యారు.. అనంతరం పలు కమిటీల మీద వారు ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా నంద్యాల టీడీపీ అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సోమవారం మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కమిటీల గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈరోజుకి దాదాపు 70 శాతం కెఎస్ఎస్ (కుటుంబ సాధికార సారథులు) సహా వార్డు కమిటీలు ను కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు మరో రెండు , మూడు రోజులలో 100 శాతం కెఎస్ఎస్ ను పూర్తి చేస్తామని తెలిపారు.

## శ్రీ యాదగిరి నరసింహస్వామి జీర్ణోద్ధరణ కార్యక్రమం.

**ఆంధ్ర ప్రగతి గోస్పాడు మే 05:** గోస్పాడు మండలం తేళ్ళపురి గ్రామం నందు భక్తులు కొలిచే కొంగు బంగారముగా స్వయంభువుగా వెలసియున్న శ్రీ యాటగిరి నరసింహస్వామి భక్తులను అనుగ్రహిస్తూ వారి కోరికలను తీరుస్తూ కాపాడుతున్నారు. వధాన్యులైన భక్తులు, గ్రామస్తుల సహాయ సహకారములతో నూతనముగా గుడి జీర్ణోదరణ మరియు నూతన విగ్రహప్రతిష్ట కార్యక్రమాలు 6,7, 8 తేదీలలో గ్రామ పెద్దలు అంగరంగ వైభవముగా నూతన విగ్రహాల ప్రతిష్టను, వేదమూర్తులైన బ్రహ్మశ్రీ తాటిపాటి వెంకటరమణ శర్మ గారి ఆచార్య బృందం చేత ఈ కార్యక్రమాలు మూడు రోజులపాటు హెూమములు, మహాబలి, మహాపూర్ణహుతి, దేనుదర్శనములు, మహామంగళ హారతి, తీర్థప్రసాదాలు జరుగుతున్నాయని ఆలయ పెద్దలు తెలిపారు. కోరి వచ్చిన భక్తులకుఉదయం అల్పాహారము,భోజన సదుపాయాలు



ఏర్పాటు చేశామని భక్తులు అందరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పెద్దలు తిరుపతి. తిరుపతి, తిరుపతి. సుబ్బారాయుడు, కథాల, శ్రీనివాసులు, కథాల. వెంకటయ్య,పాశం వెంకటయ్య, తిరుపతి రామచ్చేంద్రుడు,తిరుమల నడిపి నరసింహుడు, కథల బాలయ్య ఎద్దుల,ఓబులేసు , ఓబులేసు, మిగతా పెద్దలు కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## డిఆర్ఓ కు వినతిపత్రం ఇచ్చిన జేపీసీ నాయకులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:**




47 సభ్య సంఘాల, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఐక్య వేదిక , రాష్ట్ర, జిల్లా సభ్యులు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి తమ సమస్యలు విన్నవించుట కొరకు వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన దాదాపు 60 మంది వారి సమస్యలు, చెప్పుకొనుటకు కలెక్టర్ ని కలవడానికి ప్రయత్నం చేయగా, వారితో చాలా దురుసుగా ప్రవర్తించడమే గాకుండా, నమస్కారానికి ప్రతి నమస్కారం కూడా ఇవ్వకుండా కొప్పడడాన్నీ ఐక్య వేదిక రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీ బాజీ పఠాన్ తీవ్రంగా, ఒక పత్రిక ప్రకటన లో ఖండించారు. మే 1 నుండి 5 వరకు సంఘ సభ్యుల బృందం చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప, శ్రీ సత్య సాయి, అనంతపురం, కర్నూలు జిల్లాల కలెక్టర్స్ తమను కలిసిన జేపీసీ నాయకులను చిరునవ్వుతో పలకరించి సమస్యలు సవధానంగా విని ప్రభుత్వానికి తెలియజేస్తామని చక్కగా స్పందించరని, తోటి ఉద్యోగులే తమ సమస్యలు విన్నవించుట వస్తే ఇలా దురుసుగా ప్రవర్తించి, కనీసం మా వినతిపత్రం ను ముట్టుకోకపోవడం జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులను తీవ్రంగా అవమానిచడమే అని కలెక్టర్ సామాన్య ప్రజానీకం తో ఇలాగే ప్రవర్తిస్తే ప్రభుత్వానికి ఎంత చెడ్డ పేరు వస్తుందో ఊహించుకోవచ్చని, అధికారుల ఇలాంటి ప్రవర్తన జిల్లా ప్రజలకు ఎంతో చేటు చేస్తుందని, వారి సమస్యలు చెప్పుకొనుటకు జంక వచ్చు అని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ పై ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని సంఘ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ రాము నాయక్ కు వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప, జిల్లా సహా అధ్యక్షుడు శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు ఫక్రుద్దీన్, సునీల్ కుమార్ సిటీ అధ్యక్షులు సత్యం, మహిళా కార్యవర్గ సభ్యులు ప్రభావతమ్మ, లక్ష్మీ దేవమ్మ, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బహుజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు.

**ఆంధ్ర ప్రగతి విజయవాడ మే 05:**




ఈ కమిటీలో రాష్ట్ర అధ్యక్షులు పాలుట్ల రమణ రాష్ట్ర ఉపాధ్యక్షులు నులక చందనం బాలన్న, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లెపోగు రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రౌతుల పైడిరాజు, రాష్ట్రవర్కింగ్ ప్రసిడెంట్ మగటాల బాలముని, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ మధు కృష్ణ, లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలుట్ల రమణ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై 15 సంవత్సరాల నుండి నిరంతరం పోరాటం చేయడం జరిగింది. ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు యాజమాన్యాలు అధిక ఫీజులు పాల్పడుతూ విద్యను వ్యాపారంగా మారుస్తున్న ఈ ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలపై బహుజన విద్యార్థి సంఘం ఖండిస్తుందని ఆయన హెచ్చరిక తెలియజేశారు. అదే విధంగా పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన అన్నారు. మరియు విద్యార్థుల సమస్యల పైన హాస్టల్ లో ఉన్న సమస్యలపై విద్యార్థుల సమస్యలపై కృషి చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు పాలుట్ల రమణ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు రాజు, ఆలీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాణ్యం తహసీల్దార్ కార్యాలయం కు వెళ్లే రహదారి ని వెడల్పు చేయండి.



**ఆంధ్ర ప్రగతి పాణ్యం మే 05:** పాణ్యం మండలం లో తాసిల్దార్ కార్యాలయం కు వెళ్లాలంటే 30 ని. సమయం పడుతుంది పాణ్యం లో ప్రధాన సెంటర్ నుండి ఇష్ట నుసారంగా ప్రజలు ముందుకు జరిగి ఇల్లు కట్టుకొని రహదారి కనపడకుండా చేసారు. ఎస్సీ కాలనీ, బిసి కాలనీ, ఇంక తదితరులు ఏరియా లకు ఏదైనా వాహనాలు వెళ్ళలంటే చాలా ఇ రుకుగా ఉన్నవి, ప్రధానముగా ఇక్కడ ఉన్న ప్రభుత్వ కార్యాలయం లకు వెళ్లాలనంటే భయం వేస్తుంది ఎక్కడ ఎక్కడ ఏ వాహనము వచ్చి తగులుతుందో అని కావున గ్రామ పంచాయతీ అధికారులకు గతం లో తెలియచేసాము వెంటనే అదికారులు స్పందించి తాసిల్దార్ కార్యాలయం ఇంకా ముందు ఉన్న ప్రభుత్వఆఫీస్ లకు వెళ్లే రహదారులు వెడల్ప్ చేయాలని ఈ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమం లో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రజా సంఘాల నాయకులు, జిల్లా నాయకుడు వనము వేంకటాద్రి,జిల్లా నాయకుడు బత్తిని ప్రతాప్, మండలం లీడర్ చంద్రశేఖర్, వికలాంగుల జిల్లా అధ్యక్షుడు వనము రాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 35 వేల రూపాయలు నిర్ణయించాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:**




రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనము 35000 నిర్ణయించాలని లేబర్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపుమేరకు నంద్యాల కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్టు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రఘురాంమూర్తి ఏఐటియుసి పట్టణ అధ్యక్షుడు భూముల శ్రీనివాసులు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి రంజిత్ ఆర్టిసి స్వీపర్ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు ఆశీర్వాదమ్మ మరియమ్మ కార్మికులు పాల్గొన్నారు.

### అత్యాధునిక వసతులతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

# బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం

**ప్రారంభించిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**











**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:**

నంద్యాల పట్టణంలోని కేసి కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయ భవనంలో అత్యాధునిక వసతులతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంలో ఎంతో మంది ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు చికిత్స కోసం రావడం జరుగుతుందని. రక్తం దొరకక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, గౌరవ జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి నేతృత్వంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఏర్పాటు చేసి సమాజానికి అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమన్నారు.

రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొక ప్రాణం కాపాడేందుకు తోడ్పాటు అందించాలన్నారు. జిల్లా విభజన తర్వాత నంద్యాలలో బ్లడ్ బ్యాంక్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏదైనా అపాయకర పరిస్థితిలో రోగులకు బ్లడ్ కావాలంటే కర్నూలుకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా ఇక్కడి నుండే సరఫరా చేయవచ్చన్నారు. స్థానికంగా బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం ద్వారా నంద్యాల చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సకల సదుపాయాలతో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. గతంలో బనగానపల్లెలో బ్లడ్ బ్యాంక్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరితే రెడ్ క్రాస్ సంస్థ సానుకూలంగా స్పందించిందని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రక్తం అవసరం ఉన్న వారికి సరైన సమయంలో అందించడానికి ఇతర జిల్లాలోని రక్తనిల్వ కేంద్రాల మీద ఆధార పడకుండా మన జిల్లాలోనే రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో రెడ్ క్రాస్ సంస్థ వారి సహకారంతో రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రతి నియోజకవర్గంలో కూడా ఒక సబ్ యూనిట్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ అన్నారు. ప్రజలు అందరూ రక్త నిల్వ కేంద్రం యొక్క సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా రెడ్ క్రాస్ సైన్యాన్ని ఒకటి తయారు చేసి యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ గా ఏర్పడి జిల్లాకు ఏ విపత్తు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా కూడా సమాయత్తం చేస్తున్నామన్నారు. అదే విధంగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జిల్లా మంత్రులకు కలెక్టర్ జిల్లా యంత్రాగం తరపున కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, డిఇఓ జనార్దన్ రెడ్డి, హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ మల్లీశ్వరి, డీసీ హెచ్ ఎస్ డాక్టర్ జఫ్రుల్ల, సెట్కూర్ సిఇఓ డాక్టర్ వేణుగోపాల్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఖలందర్, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, సెక్రటరీ వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావ్, జాయింట్ సెక్రటరీ మమతా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులు ఉస్మాన్ బాషా, నాగ శేషయ్య, మద్దిలేటి, నాగరాజు, చైతన్య, యాకూబ్, సురేంద్ర, రెడ్ క్రాస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ మండ్ల గురప్ప నూతన గృహ ప్రవేశం కు హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:** ప్రముఖ కాంట్రాక్టర్, సాగునీటి సంఘం నేత మండ్ల గురప్ప నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. అనంతరం మండ్ల గురప్ప కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మండ్ల గురప్ప ఉన్న స్థాయి నుంచి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. గురప్ప తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారని వారికి పార్టీ తరఫున మంచి గుర్తింపును కూడా ఇస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి , డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్, తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ హరిబాబు, వాహిద్ హుసేన్ మరియు నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## నంద్యా సేవా ప్రగతి లయన్స్ క్లబ్ కు రాష్ట్రస్థాయి అవార్డు.

**-లయన్ పెసల శ్రీకాంత్ కు మల్టిపుల్ రాష్ట్ర అవార్డు.**









**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:**

నంద్యాల జిల్లా కేంద్రంలోని సర్వజన వైద్యశాలకు వచ్చే వందలాదిమంది రోగుల సహాయకులకు సేవా దృక్పథంతో ప్రతిరోజు మధ్యాహ్నం,రాత్రి భోజనం వసతి కల్పిస్తున్న నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డులు దక్కాయి. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ ల సమాఖ్య చైర్ పర్సన్ డి శ్రీ శాంతి ఆధ్వర్యంలో మల్టిపుల్ డిస్ట్రిక్ట్ (316) 9వ మల్టిపుల్ కన్వెన్షన్ అడబాల గార్డెన్స్ లో ఈనెల 2,3, 4వ తేదీల్లో అట్టహాసంగా నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల నుంచి లయన్స్ సభ్యులు, లయన్స్ నాయకులు ,అంతర్జాతీయ స్థాయి నాయకులు హాజరయ్యారు. పాలకొల్లు స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను అభినందించారు. చివరి రోజు మల్టిపుల్ అవార్డు 2023-24,2024 - 25 సంవత్సరాలకు ఉత్తమ సేవ క్లబ్ లు, ఉత్తమ సేవా ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ప్రకటించి అందజేశారు. ఇందులో లయన్ ఆఫ్ ది మల్టిపుల్ అవార్డు 2023 - 24 అవార్డు లయన్ పీఎంజేఫ్ పెసల శ్రీకాంత్ కు నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ కు దక్కింది. బెస్ట్ రిలీవింగ్ ది హంగర్ ప్రోగ్రాం కింద ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద నంద్యాల సేవా ప్రగతి లైన్స్ క్లబ్ కు అభినందిస్తూ అవార్డ్ అందజేశారు. అప్పటి మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ వంకా రవీంద్రనాథ్ చేతుల మీదగా అవార్డు ను అందజేశారు. బెస్ట్ జి ఎల్ టి కోఆర్డినేటర్ 2024-25 ఆఫ్ మల్టీపుల్ డిస్ట్రిక్ట్ 316 అవార్డు ను లయన్ పెసల శ్రీకాంత్ కు ప్రస్తుత మల్టిపుల్ చైర్మన్ దామర్ల శాంతి చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మూడవ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎండార్స్ విజయ్ కుమార్ రాజు, ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఎండార్స్ సుభాష్ బాబు, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ ఏ వి ఆర్ ప్రసాద్, డిస్టిక్ గవర్నర్ మాఘం గౌతమ్, డిస్టిక్ గవర్నర్ ఎలెక్ట్ యిల్లూరు గోపాలకృష్ణ,వీడిజి- 1 విరూపాక్ష,,నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు పత్తి గిరిబాబు, డిస్టిక్ చైర్మెన్ రవి ప్రకాష్, నంద్యాల లయన్స్ క్లబ్ నిజాముద్దీన్,కార్యదర్శి శిరిగిరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# 11 మంది రైతులకు 32.71 ఎకరాల డి నోటిపై పత్రాల పంపిణీ.

**-దీర్ఘకాల అపరిష్కృత భూ సమస్యలకు పరిష్కారం.-జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 05:** చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 11 మంది రైతులకు డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలను అందజేసామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత డి నోటిఫై పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూసమస్యలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించి నిషేధిత జాబితా నుండి 11 మంది రైతులకు 32.71 ఎకరాల విస్తీర్ణం గల డి నోటిఫై పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూ నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు, 22 ఏ1 భూములు గత ఐదారు సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో పెండింగ్లో ఉండి పరిష్కారం కానీ సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత తహాశీల్దార్లు, ఆర్డీఓలు, సెక్షన్స్ సిబ్బంది త్వరితగతిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. బాధిత సర్వే నంబర్ల రైతులను ఐజిఆర్ఎస్ నిషేధిత జాబితాలో డీనోటిఫై చేయాలని సంబంధిత రిజిస్ట్రార్ లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వెబ్ ల్యాండ్ పోర్టల్ లో అప్డేట్ చేయడంతో పాటు డీనోటిఫై పత్రాలు ఇచ్చిన నిషేధిత భూముల నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహాశీల్దార్లను ఆదేశించారు.

దీర్ఘకాలిక భూ సమస్య బాధితులైన 11 మందికి కలెక్టర్ డి నోటిఫై పత్రాలను అందజేశారు. అందులో సిరివెళ్ల మండలం, సిరివెళ్ల గ్రామ నివాసి నాయక్ నజీర్, %o/శీ%.నబీ సాహెబ్, సర్వే నంబరు.143 లో 4.27 ఎకరాలు, సిరివెళ్ల మండలం, బోయలకుంట గ్రామ నివాసి కంచర్ల వీరారెడ్డి, సర్వే నంబరు.506 లో 1.48 ఎకరాలు, నంద్యాల అర్బన్ మండలం, మూలసాగరం గ్రామ నివాసి ఎన్.రవికాంత్ రెడ్డి, సర్వే నంబరు.684-బి1ఎలో 0.25 ఎకరాలు, సర్వే నంబరు.687-2ఎలో 0.22 ఎకరాలు, రుద్రవరం మండలం, ఎర్రగుడిదిన్నె గ్రామ నివాసి ఆలమూరు పెద్దకేశవులు, ఆలమూరు చిన్నకేశవులు %o/శీ%.చెన్నయ్య, సర్వే నంబరు.489-3లో 2 ఎకరాలు, సర్వే నంబరు.489-4లో 0.21 ఎకరాలు, నంద్యాల రూరల్, చాపిరేవుల గ్రామ నివాసి ఎర్రబోలు బ్రహ్మేశ్వర రెడ్డి, సర్వే నంబరు.183/1ఎలో 0.67 ఎకరాలు, ఆళ్లగడ్డ మండలం, పి.చింతకుంట్ల గ్రామ నివాసి ఈడిగ పెద్ద నరసింహుడు, %o/శీ%.ఈ.చిన్న నరసింహుడు, సర్వే నంబరు.501/ఎలో 2.44 ఎకరాలు, కొలిమిగుండ్ల మండలం, తొల్లమడుగు భానుముక్కల గ్రామ నివాసి మొలకల గోపాల్ రెడ్డి, మొలకల లక్ష్మీదేవి, సర్వే నంబరు.619/1 లో 2.11 ఎకరాలు, బనగానపల్లె మండలం, కృష్ణగిరి గ్రామ నివాసి చింతమాను మద్దిలేటి, సర్వే నంబరు.163లో 1.51 ఎకరాలు, బనగానపల్లె మండలం, కృష్ణగిరి గ్రామ నివాసి ఈడిగ సుబ్బమ్మ, సర్వే నంబరు.17లో 6.50 ఎకరాలు, బనగానపల్లె మండలం, బనగానపల్లె గ్రామ నివాసి కె.గుర్రెడ్డి, %o/శీ%.లేట్ గురెడ్డి, నాగ పినాకిని రెడ్డి, %o/శీ%.లేట్ నాగేశ్వర రెడ్డి, సర్వే నంబరు.153-1ఎలో 2.50 ఎకరాలు, మిడ్తూరు మండలం, రోళ్లపాడు గ్రామ నివాసి బిడుగు %o/శీ%.మున్నయ్య, సర్వే నంబరు.618/1లో 8.55 ఎకరాలకు డి నోటిఫై ఉత్తర్వుల పత్రాలను సంబంధిత బాధిత రైతులకు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని, భావోద్వేగంతో వెలిబుచ్చుతూ కలెక్టర్ కు కృత్ఞతలు తెలిపారు.

# రెవెన్యూ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి.

**-రీఓపెన్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి.**
**-పిజిఆర్ఎస్ కు 207 దరఖాస్తులు.-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 05:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి అత్యధికంగా ఉన్నాయని వితిన్ ఎస్-ఎల్ఎ లోగా పరిష్కరించేందుకు ఆర్డీవోలు, తహాశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన వినతులలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ఫిర్యాదుల అత్యధికంగా ఉన్నాయని వీటన్నిటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలు, తహాశీల్దార్లను ఆదేశించారు. అర్జీదారుల ఫిర్యాదులను సరిగ్గా రెడ్రస్ చేయని కారణంగా 77 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో 25 రెవెన్యూ, 11 సర్వేకు శాఖకు సంబంధించినవి ఉన్నాయని ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ తీసుకొని క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి నాలుగు సచివాలయాలు ఇంతవరకు అభిప్రాయ సేకరణ ప్రారంభించకపోవడానికి గల కారణాలు ఏంటని కలెక్టర్ డిఎల్డిఓ, డిప్యూటీ సీఈఓ ను ప్రశ్నిస్తూ అభిప్రాయ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా పెండింగ్ లో ఉన్న 102 మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా, సిటిజన్ ఈ-కేవైసీ 1.20 లక్షలు, 996 మంది వర్క్ ఫ్రం హెూం డేటా, చిల్డ్రన్ వితౌట్ ఆధార్ 5554, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 72 వేలు పెండింగ్ లో ఉన్నాయని వీటన్నిటిని త్వరితగతిన సర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

1) నంద్యాల మండలం నూనెపల్లె కాపురస్తూరాలు తన భర్త ఆక్సిడెంట్ లో మరణించి 2 సంవత్సరాలు అవుతోందని ఇంతవరకు వితంతువు పెన్షన్ మంజూరు కాలేదని తనకు వితంతువు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 2) ఆత్మకూరు మండలం నల్లకాలువ గ్రామానికి చెందిన రాజేంద్ర ప్రసాద్ తనకు గ్రామ పొలిమేర సర్వే నంబర్ 67/1ఏ 3 లో 4 ఎకరాల భూమి ఉందనీ.. సంబంధిత పొలం వక్ఫ్ బోర్డుకు చెందిందని చెబుతున్న నేపథ్యంలో నా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో దాదాపు 207 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శిల జాబితాను సిద్ధం చేయండి.

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళిక నివేదికలు ఇవ్వండి.**
**-ఇళ్ల నిర్మాణాలకు పొసెషన్ సర్టిఫికెట్లు జారీ చేయండి.**
**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 05:** పి4 సర్వే ద్వారా గుర్తించిన బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శకులను అన్వేషించి మండలాల వారీగా జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభివృద్ధి అంశాలపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పేదరికం నిర్మూలనకు పి4 (ప్రజా-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యం) సర్వే ద్వారా మండలాల వారీగా గుర్తించిన 43,021 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని చేయూత నిచ్చేందుకు మార్గదర్శకులను గుర్తించాలన్నారు. ఇప్పటివరకు 458 మంది మార్గదర్శకులను మాత్రమే గుర్తించారని, మండలాల వారీగా సంపన్న కుటుంబాల మార్గదర్శకులను గుర్తించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై నియోజకవర్గాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు తమ పరిధిలోని లక్ష్యాల సాధనపై సంబంధిత మండల స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించుకొని నిర్దేశిత ప్రగతి సాధించేలా కృషి చేయాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో గత ఏడాది కంటే ఈ ఆర్థిక సంవత్సరం 19 శాతం అదనపు రుణాలు ఇచ్చేందుకు ప్రణాళిక నివేదికలు ఇవ్వాలన్నారు.జిల్లాలో 26,139 మంది ఇళ్లు లేని నిరుపేదలు ఉన్నారని ఇప్పటివరకు 12,651 ఇళ్లకు మాత్రమే పొసెషన్ సర్టిఫికెట్లు మంజూరు చేశామని... మండలాల వారీగా సంబంధిత లబ్ధిదారుల డేటాను తీసుకొని పొసెషన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తహాశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో చాలా వెనుకబడి ఉన్నామని ఆర్డీఓలు, తహశీల్దార్లు బాధ్యతగా తీసుకొని గృహ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

# బనగానపల్లెలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తాం.!

**-రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 05:** బనగానపల్లె పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు ప్రతి ఒక్కరికి 2 సెంట్ల ఇళ్ల పట్టాలు ఇస్తామని గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిరుపేదల ఇళ్ల పట్టాల అంశంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డోన్ ఆర్డీవో నరసింహులు నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, బనగానపల్లె మండల తాసిల్దారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లి పట్టణంలో దాదాపు 3500 నుంచి 4 వేల మంది నిరుపేదలకు 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి పేదలకు పట్టాలు ఇచ్చేందుకు వీలుగా ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారుల పరిశీలనలో భాగంగా బనగానపల్లె పట్టణం భానుముక్కల గ్రామంలో పరిధిలో ప్రభుత్వ భూమిని గుర్తించాలని మంత్రి ఆదేశించారు అయితే 3500 నుంచి 4 వేల మందికి 2 సెంట్లు చొప్పున ప్రభుత్వ స్థలం ఇవ్వడానికి దాదాపు 116 నుంచి 140 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం అవుతోందని అధికారులు తెలిపారు. అలాగే బనగానపల్లెలో ఆటోనగర్ ఏర్పాటుకు సాధ్యసాద్యాలను పరిశీలించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బనగానపల్లెలో కార్పెంటర్లకు శాశ్వత నివాసాలు ఏర్పాటుకు కార్పెంటర్ కాలనీ ఏర్పాటుపై కూడ సాధ్యసాద్యాలను పరిశీలించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# విద్యార్థులను మోసం చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి.



ANDHRA PRADESH OPEN SCHOOL SOCIETY : AMARAVATI
SSC Public Examinations, March - 2024
MEMORANDUM OF MARKS
(This is issued for information only and not valid for any other purpose)

| | | | |
|---|---|---|---|
| Hall Ticket No : | 2426080060 | Medium : | E |
| Name of the Candidate : | SADE CHARAN TEJA | | |
| Fathers Name : | SADE VIJAYA KUMAR | PH : | |
| Mothers Name : | SADE LAKSHMI | AdmnNo : | 232620103045 |
| DOB : | 03/06/2007 | | |
| AI Code & Name : | 2620103-NAVABHARATH HIGH SCHOOL EM T.M.NOONEPALLI (V),NANDYAL (M),NANDYAL DISTRICT | | |

| Sl.No | Code | Subject | Marks Secured | Marks Secured in Words | Result |
|---|---|---|---|---|---|
| 1 | 202 | ENGLISH | 92 | NINE TWO | P |
| 2 | 205 | TELUGU | 44 | FOUR FOUR | P |
| 3 | 211 | MATHEMATICS | 44 | FOUR FOUR | P |
| 4 | 212 | SCIENCE & TECHNOLOGY | 37 | THREE SEVEN | P |
| 5 | 213 | SOCIAL STUDIES | 47 | FOUR SEVEN | P |

Result : PASS | TOTAL MARKS : 264 | Division : SECOND

Date of Issue-25-04-2024
Asterisk(*) Old Marks
T -Transfer of Credit.
S Charan Teja
DIRECTOR, APOSS



ANDHRA PRADESH OPEN SCHOOL SOCIETY : AMARAVATI
SSC Public Examinations - March-2025
MEMORANDUM OF MARKS

dent Details:

| | | | |
|---|---|---|---|
| l Ticket Number : | 2522070064 | Medium : | ENGLISH |
| ne of the Candidate : | SADE SAMIPA | | |
| her's Name : | SADE VIJAYA KUMAR | PH : | NA |
| ther's Name : | SADE LAKSHMI | Admn.No : | 242230102074 |
| B : | 08/11/2009 | | |
| Code & Name : | 2230102 - PR GOVT HIGH SCHOOL,JAMMALAMADUGU(T),JAMMALAMADUGU (M),YSR DISTRICT | | |

rks Details :

| bject Code | Subject | Marks Secured | Marks Secured in Words | Result |
|---|---|---|---|---|
| 202 | ENGLISH | 63 | SIX THREE | P |
| 205 | TELUGU | 86 | EIGHT SIX | P |
| 211 | MATHEMATICS | 90 | NINE ZERO | P |
| 212 | SCIENCE & TECHNOLOGY | 50 | FIVE ZERO | P |
| 213 | SOCIAL STUDIES | 68 | SIX EIGHT | P |

Result : PASS | Total Marks : 357 | Division : FIRST

Date of Issue : 23-04-2025
Asterisk(*) Old Marks
(AS*) Additional Subject
T - Transfer of Credit.
S.Samipa
DIRECTOR, APOSS

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 05:** నంద్యాల జిల్లా నంద్యాల మండలం కానాల గ్రామంలో నివాసముంటున్న సాదే లక్ష్మీ విజయకుమార్ దంపతులకు జన్మించిన చరణ్ తేజ్, సమీప విద్యార్థులనుండి రెగ్యులర్ గా లక్ష నలభై ఏడు వేల రూపాయలు ఫీజులు కట్టించుకొని రసీదులు ఇచ్చి టిసి లకు, పరీక్షలకు, మార్కుల మెమోలకు అంటూ దాదాపుగా డెబ్బై వేల రూపాయలు తీసుకొని జమ్ములమడుగు ఓపెన్ స్కూల్ లో పరీక్షలు వ్రాయించి నవభారత్ స్కూల్ యాజమాన్యం మోసం చేశారని, విచారించి తమకు న్యాయం చేయాలని నేడు పి.జీ.ఆర్.ఎస్ లో కలెక్టర్ గారికి పిర్యాదు చేసినట్లు బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ తెలిపారు. విద్యార్థులు సాదే చరణ్ తేజ్ సాదే సమీపలు మాట్లాడుతూ తాము మొదట గుడ్ షపర్డ్ స్కూల్ లో చదివారని, ఫీజులు కట్టే విషయంలో ఇబ్బంది ఏర్పడినపుడు వేధించారని, తదుపరి ఫీజులు చెల్లించుటకు వెళ్ళినపుడు డబ్బులు తీసుకోకపోగా, టిసి లు ఇవ్వాలని కోరినా ఇవ్వలేదని అన్నారు. ఈ విషయంలో నంద్యాల ఎంఇఓ కు చెబితే వారు తమరి మాట వినరని పట్టించుకోలేదని అన్నారు. అంతేకాకుండా తమ సమీప బంధువు రిటైర్డ్ టీచర్ అంకన్న ద్వారా నవభారత్ స్కూల్ చేర్పించగా, అక్కడ రెగ్యులర్ గా అన్ని రకాల ఫీజులు చెల్లించి రసీదులు తీసుకున్నామని, పరీక్షల టైం లో తాము అర్హులు కాదని, జమ్ములమడుగు ఓపెన్ స్కూల్ తీసుకెళ్లి పదవ తరగతి పరీక్షలు వ్రాయించి డబ్బులు అన్నియు తీసుకొని మోసం చేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు జరిగిన మోసంపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అక్రమంగా ఫీజుల రూపంలో వసూలు చేసిన పైకం రికవరీ చేయించాలని, అవకాశం ఉంటే క్రిమినల్ కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు.

# బాధిత ఫిర్యాదులను విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయం చేస్తాం..!

**-పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 93 ఫిర్యాదులు.**
**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మే 05:** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం న జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంనకు వచ్చి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలి. నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన షేక్ సుహాన కు మంత్రి బీసీ అభినందనలు.

**-బనగానపల్లె నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 8 వ తరగతి చదువుతున్న షేక్ సుహాన.**
**-షేక్ సుహాన జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించడం మనందరికీ గర్వకారణం అన్న మంత్రి.**
**-క్రీడల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లి మే 05:** జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని షేక్ సుహానను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టును మొదటి స్థానంలో నిలిపిన షేక్ సుహానాను ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోమవారం తన ఛాంబర్ లో ప్రత్యేకంగా అభినందించారు. గత నెల 25 నుండి 29వ వరకు ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రాలో జరిగిన జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో విద్యార్థిని షేక్ సుహానా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించడం. ఈ జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తొలి స్థానంలో నిలిచి విజేతగా నిలవడం మనందరికీ గర్వకారణమని మంత్రి తెలిపారు.బనగానపల్లె విద్యార్థిని రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించి.. రాష్ట్ర జట్టు తరపున ఆడి జాతీయ స్థాయిలో బనగానపల్లె నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇందుకు ప్రోత్సహించిన ఆమె తల్లిదండ్రులు, నెహ్రూ హైస్కూల్ యాజమాన్యానికి, వ్యాయామ ఉపాధ్యాయులకు మంత్రి అభినందనలు తెలిపారు. క్రీడల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో ప్రతిభ చూపడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోదూరు హరినాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ కోదూరు కమల్ తేజా రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కోదూరు రవితేజా రెడ్డి, వ్యాయామోపాధ్యాయులు విద్యార్థిని షేక్ సుహానాను అభినందించారు.

# రాహుల్ గాంధీ పోరాటంతోనే మోడీ కులగలన ప్రకటన చేశారు.

-సామాజిక న్యాయ దర్శానికుడు రాహుల్ గాంధీ.
-రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన లక్ష్మీ నరసింహ యాదవ్.
-కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.
-50 శాతం రిజర్వేషన్ పరిధిని రద్దు చేయాలి.
-ఈ డబ్ల్యూ సి రిజర్వేషన్ అందరికీ సమన్యాయం జరగాలంటే కులగరణ జరగాలి.
-కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ వెంటనే ఏర్పాటు చేయాలి.
-జ. లక్ష్మీ నరసింహ యాదవ్
కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఎఐసిసి మెంబర్.




**ఆంధ్ర ప్రగతి కర్నూలు మే 05:**
కర్నూలు నంద్యాల చెక్పోస్ట్ సర్కిల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి మాజీ అధ్యక్షులు లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన లక్ష్మీ నరసింహ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం అనంతరం కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మరియు ఏఐసిసి మెంబర్ లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పోరాటం తోనే నరేంద్ర మోడీ కులగనన ప్రకటన చేశారు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఈ దేశంలో కుక్కలకు నక్కలకు పులులకు చెట్లకు లెక్కలు ఉన్నాయి గాని దేశంలో 60% పైగా ఉన్నటువంటి బీసీల జనాభా లెక్కలు లేకపోవడం విద్య ఉద్యోగ రాజకీయ అన్ని రంగాల్లో ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. ఇది గమనించినటువంటి రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రలో ఎంతోమంది ఓబీసీలను వారి యొక్క స్థితిగతులు తెలుసుకొని ఈ దేశంలో ఎవరి జనాభా ఎంత ఉంటే వారికి అంత వాట చెందాల్సిందే సామాజిక న్యాయం జరగాల్సిందే సామాజిక న్యాయం జరగాలంటే జనాభా లెక్కల్లో కుల గణన జరగాలి. అని రాహుల్ గాంధీ పోరాటం మొదలు పెట్టారు. ఆ పోరాటంతో దిగివచ్చినటువంటి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం కానీ క్యాబినెట్ నిర్ణయానికి పరిమితం కాకుండా తక్షణమే కులగణన చేపట్టి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా తగ్గట్టు రిజర్వేషన్ కల్పించాలని లక్ష్మీ నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. గతంలో బిజెపి నాయకులు నరేంద్ర మోడీ కూడా కుల గణన చేయమని అడిగే ప్రతి ఒక్కరు అర్బన్ నక్సలైట్లుగా నరేంద్ర మోడీ మాట్లాడారు, కానీ రాహుల్ గాంధీ మనిషికి ఎక్రే ఏ విధంగా తీస్తే జబ్బులు బయటపడతాయో ఈ దేశ జనాభాలో కులగనన చేపడితే ఏ రంగాల్లో ఎవరి వాటా ఎంత ఉందో బయటపడుతుంది. తక్షణమే కులగరణ చేపట్టాలని చెప్పి రాహుల్ గాంధీ పోరాటం చేశారు నిజంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కేంద్రంలో ఓబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. 50% రిజర్వేషన్ పరిమితిని రద్దు చేయాలి ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అత్యున్నత సమావేశాలలో కూడా అహ్మదాబాద్ ఎఐసిసి ప్లీనరీలో కూడా బీసీ కులగలను మేము కట్టుబడి ఉన్నాము బీసీలకు సామాజిక న్యాయం జరగాలి జ్యుడీషియల్లో రాజకీయ రంగంలో పారిశ్రామిక రంగంలో బీసీల యొక్క వాటా చాలా తక్కువగా ఉంది వారి జనాభా తగ్గట్టు వారికి అన్ని రంగాల అభివృద్ధి చెందాలంటే కుల గణన చేయడమే ముఖ్యమని ఎన్నో పెద్ద పెద్ద సభలలో కూడా రాహుల్ గాంధీ మాట్లాడి ఈరోజు సామాజిక న్యాయ దర్శనాయకుడుగా రాహుల్ గాంధీ అని అభివర్ణించారు. కొంతమంది అవగాహన లేక ఇది ఓన్లీ బీసీలకే కులగలనా అని అనుకుంటున్నారు దేశవ్యాప్తంగా కులగనగా జరిగితే కమ్మ సామాజిక వర్గానికి ఎంత రిజర్వేషన్ ఇవ్వాలి రెడ్డి సామాజిక వర్గానికి ఎంత రిజర్వేషన్ ఇవ్వాలి వైశ్యాస్ కులానికి ఎంత రిజర్వేషన్ ఇవ్వాలి కాపు కులానికి ఎంత రిజర్వేషన్ ఇవ్వాలి బ్రాహ్మణ లకు ఎంత రిజర్వేషన్ ఇవ్వాలని తెలుతుంది కేంద్ర రాష్ట్రాలలో ఈడబ్ల్యుసి రిజర్వేషన్ ఎవరికి ఎంత రిజర్వేషన్ ఇవ్వాలో తెలియక వాటిలో కొంతమందికే ఆ రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారని ఈ కులగలను వల్ల అందరికీ న్యాయం జరుగుతుందని లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రజాక్ వలి అసంఘటిత కార్మికుల జిల్లా అధ్యక్షుడు పఠాన్ హబీబ్ ఖాన్ నంద్యాల పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ కల్లూరు మండల అధ్యక్షుడు చెన్నయ్య ఓర్వకల్లు మండల అధ్యక్షుడ విశ్వేశ్వర్ రెడ్డి ఐ ఎన్ టి సి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న శేఖరు గోవిందు భాష ప్రతాపు నవీదు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించండి

## రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి

## వైకాపా శ్రేణులకు జగన్ సూచన



అమరావతి,**మే 05, ఆంధ్ర ప్రగతి -**
:రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి.. చేతికి వచ్చిన ఎన్నో పంటలు దెబ్బతినడంతో.. రైతులు గగ్గోలు పెడుతున్నారు.. ఈ క్రమంలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నేతలతో భారీ వర్షాలపై మాజీ సీఎం వైఎస్ జగన్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు.. అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో పాటు అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించాలని స్పష్టం చేశారు..ఇక, రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వైసీపీ నేతలకు సూచించారు. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కల్లాల్లో పొలాల్లో రైతుల వద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపించిందని విమర్శించారు.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది . ఖరీఫ్లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రబీ సీజన్లో కూడా కష్టాలు పడుతున్నారని తెలిపారు.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు

# వర్రా అరెస్ట్‌పై తప్పుడు అఫిడవిట్లు

## పోలీసులకు హైకోర్టు అక్షింతలు

అమరావతి,**మే 05, ఆంధ్ర ప్రగతి -**




పోలీస్ అధికారులపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీందర్‌రెడ్డి కేసులో అరెస్ట్ సమయం, తేదీపై తప్పుడు అఫిడవిట్లు ఇచ్చారని ఫైరయ్యింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు వేసిన అఫిడవిట్లలో సమాచారం తప్పని హైకోర్టు తేల్చింది. 2024 నవంబర్ 8న అరెస్ట్ చేసి 10న చేశామని ఎలా చెప్తారని ప్రశ్నించింది. తాము తీసుకోబోయే చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలని హైకోర్టు సూచించింది. సోషల్ మీడియాలో తమకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టారని కూటమి ప్రభుత్వం గతేడాది నవంబర్‌లో వైఎస్సార్ జిల్లాకు చెందిన వర్రా రవీంద్రారెడ్డిపై అక్రమ కేసులు బనాయించింది. పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో పుల్లప్పగారి హరి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. రవీంద్రారెడ్డితో పాటు- అతడికి ఆశ్రయం కల్పించిన కమలాపురం మండలం నల్లింగాయపల్లెకు చెందిన గుర్రంపాటి సుబ్బారెడ్డి అలియాస్ సుబ్బారెడ్డి, ఎర్రగుంట్ల మండలం సున్నపురాళ్లపల్లెకు చెందిన గురజాల ఉదయ్‌కుమార్‌రెడ్డిలు కూడా కారులో ఉండటాన్ని గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే,ఈ అక్రమ కేసులపై విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు ఈ ఏడాది మార్చి నెలలో వర్రా రవీంద్రారెడ్డికి పలు కేసుల్లో బెయిల్ మంజూరు చేసింది.

# యాక్సిస్ ఎనర్జీతో ప్రజలపై భారం

## తిరస్కరించిన ఒప్పందాన్ని ఎలా పునరుద్ధరిస్తారు -సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి విమర్శలు



అమరావతి,**మే 05, ఆంధ్ర ప్రగతి -**
యాక్సిస్ ఎనర్జీ వెంచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కూటమి సర్కారు ఇప్పుడు యూనిట్ ఏకంగా రూ.4.60 చొప్పున కొనుగోలుకు సిద్ధం కావడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం రూ. 2.49 పైసలకే యూనిట్ ను కొనుగోలు చేస్తేనే విషం కక్కిన కూటమి పెద్దలు.. ఇప్పుడు ఏకండా రూ. 4.60 పైసలకు ఎలా ఒప్పందం చేసుకుంటారని ప్రశ్న వినిపిస్తోంది. ఈ ఒప్పందాన్ని ఏపీ ప్రభుత్వం వెంటనే రద్దు చేసుకోవాలని సీపీఎం డిమాండ్ చేస్తోంది. దీనిపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. '2018లో తిరస్కరించిన ఒప్పందాన్ని తిరిగి తీసుకుని రావడం దారుణం. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్లు- భారం మోపి, యాక్సిస్ కంపెనీకి కట్టబెట్టడానికి టిడిపి కూటమి ప్రభుత్వం చేయించిన ఈ ఒప్పందం ఎంత మాత్రమూ అనుమతించం. రాష్ట్ర ప్రజలపై పాతికేళ్ళపాటు రూ.15 వేల కోట్లు భారం వేసే ఈ ఒప్పందాన్ని విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ (ఏపిఈఆర్‌సి) ఆమోదముద్ర వేయడం అన్యాయం. దేశంలోని అనేక రాష్ట్రాల్లో యూనిట్ రూ.2 లు, 2.50లకి ఒప్పందాలు జరుగుతున్నాయి. గతంలో అదానీ సంస్థతో సెకీ ద్వారా సోలార్ విద్యుత్ యూనిట్ రూ.2.49లు ఒప్పందం చేసుకోగా అది అధిక రేటు- అని తెలుగుదేశంతో సహా అన్నిపక్షాలు విమర్శించాయి. నేడు దానికంటే రూ.2.10లు అధికంగా చేసే ఒప్పందాలు చేసుకోవడం దారుణం. దీన్ని వెంటనే రద్దు చేసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. యాక్సిస్' తో విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ మండిపడింది. సంపద సృష్టిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఇప్పుడు దోచుకోవడమే పనిగా పెట్టు-కున్నారని వైఎస్సార్సీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. 'కూటమి పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం. మేం సెకీతో ఒప్పందం చేసుకుంటే గగ్గోలు పెట్టారు. వైఎస్ జగన్ ప్రభుత్వం రూ. 2.49పైసలకు ఒప్పందం చేసుకుంది. దీనిపై విషం కక్కారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ. 4.60 పైసలకు ఒప్పందం చేసుకుంది. ఇవి ఎల్లో మీడియాకు కనబడటం లేదా అని ప్రశ్నించారు.

# రాయలసీమ గడ్డ...నా అడ్డా

## మా జోలికి వస్తూ ఊరుకునేది లేదు -పలు అభివృద్ధి పనులు చేపట్టిన బాలకృష్ణ



శ్రీ సత్యసాయి జిల్లా,**మే 05, ఆంధ్ర ప్రగతి -**
రాయలసీమ గడ్డ తన అడ్డా అని వైసీపీ నేతలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ నేతలను బాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు హిందూపురం అంటే రెండో పుట్టినిల్లుగా భావించేవారని నందమూరి బాలకృష్ణ అన్నారు. టీడీపీ అంటే ఒక జవాబుదారి పార్టీగా పేరుగాంచిందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు ఒక విజనరీ ఉన్న లీడర్ అని కొనియాడారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో పనులు చేయించానని గుర్తుచేశారు. హిందూపురంలో శాశ్వత తాగునీటి పథకానికి రూ. 136 కోట్ల నివేదికలు సిద్ధం చేశామని అన్నారు. మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు. 1984లోనే ఎన్టీఆర్ తూముకుంట వద్ద పారిశ్రామిక వాడ ఏర్పాటు- చేయడం.. హిందూపురం ప్రజలు మర్చి పోలేనిదని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రకమాల్లో మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి పాల్గొన్న బాలకృష్ణ.. టేకులోడులోని ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.. ఇందిరమ్మ కాలనీలో గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్వాధీన పత్రాలను మంత్రి అనగానితో కలిసి పంపిణీ చేశారు.. మొత్తం 237 మంది లబ్దిదారులకు స్వాధీన పత్రాలు అందజేశారు.. ఇక, ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. టీ-డీపీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమ గడ్డ.. నా అడ్డా.. అని పేర్కొన్నారు..

# జగన్ తప్పుచేస్తే జగన్‌నే జైలులో పెట్టాలి

## ఐపిఎస్ అధికారి పిఎస్సార్ అరెస్ట్ పెద్ద తప్పిదం - అధికారులను ఇలా కేసుల్లో ఇరికించడం సరికాదు

## ముంబై నటి జెత్వానీ కేసు అక్కడే తేల్చాలి -మీడియాతో మాజీ ఎంపి ఉండవల్ల అరుణ్ కుమార్



రాజమండ్ర,**మే 05, ఆంధ్ర ప్రగతి - :** సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుపై సీనియర్ రాజకీయ నేత, రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులు అరెస్టు చాలా పెద్ద తప్పు అని అభిప్రాయపడ్డారు.. రాజమండ్రిలో ఉండవల్లి అరుణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం విజయవాడ జైలుకు వెళ్లి పీఎస్ఆర్ ను కలిసి వచ్చానని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పీఎస్ఆర్ పై కక్ష సాధిస్తోందని ఆరోపించారు. ముంబై నటి తనను రేప్ చేశారని ఫిర్యాదు ఇచ్చిందని , ముంబైలో ఆ కేసు పరిష్కారం కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో విచారణ ఎలా ప్రారంభిస్తారు? అని ప్రశ్నించారు. పీఎస్ఆర్ అరెస్ట్ పోలీస్ శాఖపై చాలా ప్రభావం చూపుతుందని వ్యాఖ్యానించారు. తాను మరి కొంతకాలం జైల్లో ఉండడానికి సిద్ధంగా ఉన్నానని పీఎస్ఆర్ నాతో చెప్పారని అన్నారు. ఈ కేసు కు సంబంధించి ముంబైలో పూర్తి సమాచారాన్ని సేకరించి త్వరలో మరోసారి మీడియా ముందుకు వస్తానని ఉండవల్లి అరుణ్ కుమార్ వెల్లడించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వగానే కక్ష సాధింపు చర్యలు వద్దని గతంలోనే చెప్పానని ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. జగన్ తప్పు చేస్తే జగన్‌ని జైలులో పెట్టాలని చెప్పారు. పోలీసులను జైల్లో పెట్టవద్దని అన్నారు. చాలా మంది ఐపీఎస్, ఐఏఎస్‌లు తనకు స్నేహితులుగా ఉన్నారని తెలిపారు. అందులో పీఎస్ఆర్ ఆంజనేయులు ఒకరని.. ఆంజనేయులు జైలుకి వెళ్లినప్పుడు చూడటానికి వెళ్లానని అన్నారు. డీజీ స్థాయి అధికారిని జైల్లో పెట్టడం ఇదే తొలిసారని ఉండవల్లి అరుణ్ కుమార్ తెలిపారు. పునర్వ్యభజన చెల్లదని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశానని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గుర్తుచేశారు. పిటీషన్‌లో మార్పు చేసి ఏపీ పునర్వ్యభజన తప్పు అని నిర్ధారించాలని మళ్లీ సుప్రీంకోర్టులో పిటీషన్ వేశానని తెలిపారు. 2014 ఫిబ్రవరి 18వ తేదీన పార్లమెంట్‌లో బిల్లు పాస్ కాకుండానే ఏపీ విభజన చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేయలేదని తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఒక సీనియర్ న్యాయవాదిని ఏర్పాటు-చేసి సుప్రీంకోర్టులో కేసు పాలో ఆప్ చేయాలని కోరారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కేసుకు ఒక ఆశాజ్యోతి అని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. పునర్వ్యభజనలో ఏపీకి జరిగిన అన్యాయంపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి నేటికి 11 ఏళ్లు పూర్తయిందని వెల్లడించారు. పవన్ కల్యాణ్‌కు ఇప్పటికే ఈ విషయంపై లేఖ రాశానని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ అఫిడవిట్ ఫైల్ చేయలేదన్నారు. 2023లో రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ ఫైల్ చేసింది.. 43 సార్లు పార్టీ ఇన్ పర్సన్ గా కోర్టుకు హాజరయ్యాను.. ఆంధ్ర నుంచి ఈ విషయం ఎవరూ మాట్లాడరు అని ఆవేదన వ్యక్తం చేశారు.. విభజన చట్టంలో ఆంధ్రా కు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఒక ఆర్డర్ ఇవ్వండని కోర్టును కోరాము...పబ్లిక్ మీటింగ్‌లో మాత్రం ఆంధ్రాకు అన్యాయం జరిగిందని మాట్లాడుతున్నారు.. కానీ ఎక్కడ మాట్లాడాలో అక్కడ ప్రజాప్రతినిధులు మాట్లాడటం లేదని దుయ్యబట్టారు.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక సీనియర్ అడ్వకేట్ ను తీసుకువచ్చి వాదన వినిపించమని చెప్పాలని సూచించారు.. ప్రజాస్వామ్యానికి అతి ప్రధానమైన ఆర్టికల్ 100 లోక్‌సభలో ఏపీ రిఆర్గనైజేషన్ చట్టం చేసే సమయంలో సక్రమంగా అమలు కాలేదన్నారు.. గతంలో పవన్ కల్యాణ్ ఈ కేసుకు సంబంధించి అనుకూలంగా స్పందించారని గుర్తుచేసుకున్నారు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్..ఉగ్రవాదం విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అందరూ సమర్థించాలని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. భారతదేశంతో యుద్ధం చేసే శక్తి పాకిస్తాన్‌కు లేదని చెప్పారు. యుద్ధం జరిగితే పాకిస్తాన్ నష్టపోతుందని అన్నారు. మతం ప్రధానమనేది భారతదేశంలో సరికాదన్నారు. ఇండియాలో 12 శాతం ముస్లింలు ఉన్నారని తెలిపారు. పాకిస్తాన్‌లో హిందువులు ఒక్క శాతం మాత్రమే ఉన్నారని చెప్పారు. ముస్లింలపై వ్యతిరేకత సృష్టించకూడదని.. కానీ పాకిస్తాన్‌ను వ్యతిరేకించాలని అన్నారు. ప్రస్తుత తరుణంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టకూడదని చెప్పారు. కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రపంచ దేశాలన్నీ ఖండిస్తున్నాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ తెలిపారు.

# పెన్షన్ల పంపిణీలో అన్ని జాగ్రత్తలు: మంత్రి




అమరావతి,**మే 05, ఆంధ్ర ప్రగతి -** పింఛను పంపిణీలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు- ఏపీ సమాచారశాఖ మంత్రి పార్థసారథి తెలిపారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా పింఛను అందించే బాధ్యత అధికారులదేనని చెప్పారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల పంపిణీలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అకాల వర్షాలు, పంట నష్టంపై సీఎం సమీక్ష నిర్వహించారని, కొన్ని చోట్ల ధాన్యం తడిసినట్లు- కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏ రైతూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధాన్యం ఎలా ఉన్నా ప్రభుత్వమే వాటిని కొనుగోలు చేస్తుంది. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని పార్థసారథి తెలిపారు.

# హరిహర వీరమల్లు షూటింగ్ బిజీలో పవన్ కళ్యాణ్



హరి హర వీరమల్లు'ను ముగించేందుకు కథానాయకుడు పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. ఆయన -టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఇప్పటికే ముగింపు దశకు చేరుకోగా.. ఆఖరి షెడ్యూల్ కోసం పవన్ ఆదివారం సెట్లోకి అడుగు పెట్టారు. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సిద్ధం చేసిన సెట్లో దర్శకుడు జ్యోతికృష్ణ నేతృత్వంలో రెండు రోజుల పాటు- ఈ చిత్రీకరణ కొనసాగనుంది. దీనిలో భాగంగా పవన్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించి.. 6వ తేదీతో సినిమాకి గుమ్మడికాయ కొట్టనున్నారు. ఆ వెంటనే చిత్రబృందం కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందుతున్న చిత్రమిది. పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ (కత ఆగశసూశ) కథానాయికగా నటిస్తుండగా.. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఛాయాగ్రహణం: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వీఎస్. నిర్మాత: ఎ.దయాకర్ రావు, సమర్పణ: ఎ.ఎం.రత్నం.

# బన్నీ-అట్లీ సినిమాపై పెరుగుతున్న అంచనాలు




పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు హీరోలు తీస్తున్న సినిమాలు చిత్రసీమను షేక్ చేస్తున్నాయి. హాలీవుడ్ లెవెల్ యాక్షన్ హంగులు ఉన్న భారీ సెట్టింగ్స్, ఇలా ఎన్నెన్నో సినిమాలు ఇండియన్ సినిమా దగ్గర నుంచి వస్తున్నాయి. ఇక అలా ఇండియన్ సినిమా నుంచి రీసెంట్‌గా ఇంటర్నేషనల్ లెవెల్లో అనౌన్స్ అయిన సినిమా ఏదైనా ఉంది అంటే.. అది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ అని చెప్పవచ్చు. కాగా ఈ చిత్రం అనౌన్స్ చేసినపుడే అందులో విజువల్స్ చూసి హాలీవుడ్ లెవల్లో ప్లాన్ చేస్తున్నట్టు- అర్థం అవుతుంది. అయితే ఈ మూవీలో బన్ని మొత్తం మూడు పాత్రలు పోషించనున్నాని తెలుస్తోంది. ఇందుకోసం చాలా కసరత్తులు చేస్తున్నాడట. ఇక ఈ సినిమాతో విజువల్ ఎఫెక్ట్స్ పరంగా ఆడియెన్స్‌ని ఖచ్చితంగా మరో లోకం లోకి తీసుకెళ్ళడానికి బన్నీ ఇంకా అట్లీ- ఇద్దరు గట్టిగా ప్లాన్ చేస్తున్నారట. ఇదిలా ఉంటే ఈ రెంజ్ మూవీ కోసం యాక్టర్స్‌ని ఎంచుకోవడం ఒక్కింత కష్టం అనే చెప్పాలి. ఎందుకంటే ప్రతి ఒక్క పాత్ర చాలా ముఖ్యం. అందుకే ఇప్పటిక వరకు ఈ మూవీలో నటనటు-ల గురించి ఎలాంటి అప్ డేట్‌లు రావడంలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈ పాత్రలో ఓ బాలీవుడ్ హీరోని తీసుకునే ఆలోచనలో మూవీ టీ-ం ఉన్నట్లు- సమాచారం. మరి ఆ హీరో ఎవరు అనేది చూడాలి. ప్రజంట్ టాలీవుడ్ బారీ చిత్రాల్లో ఒక్కరైనా బాలీవుడ్ యాక్టర్స్ కచ్చితంగా ఉంటున్నారు. మరి ఈ మూవీలో ఎవరు రాబోతున్నారు చూడాలి.

# ఊరమాస్ లుక్‌లో సుహాస్



నటుడు సుహాస్ ఈ నడుమ మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటున్నాడు. తాజాగా ఆయన నటిస్తున్న మూవీ మండాడి. కోలీవుడ్ నటుడు సూరితో కలిసి ఈ సినిమా చేస్తున్నాడు. తమిళ డైరెక్టర్ మతిమారన్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నాడు. తాజాగా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో సుహాస్ ఊరమాస్ లుక్ లో వైల్డ్ గా కనిపిస్తున్నాడు. గడ్డం, పొడవాటి జుట్టు-తో రగ్డ్ లుక్ లో ఉన్నాడు. పైగా టీ-షర్టు, లుంగీలో కనిపిస్తున్నాడు. ఇది విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్నట్టు- తెలుస్తోంది. టీ-షర్టు మీద టీ- సునామీ రైడర్స్ అని రాసి ఉంది. ఇదేదో కబడ్డీ ఆట నేపథ్యంలో సాగుతున్నట్టు- ఉంది. ఇంకో పోస్టర్ లో సూరి, సుహాస్ సముద్రంపై పడవల్లో సీరియస్ లుక్ లో కనిపిస్తున్నారు. ఈ రెండు లుక్స్ ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. సుహాస్ ఇలాంటి సీరియస్ లుక్ లో ఇప్పటి వరకు కనిపించలేదు. ఇంత రగ్డ్ లుక్ తో కనిపిస్తుండటంతో ఈ మూవీపై ఒక్కసారిగా హైప్ పెరుగుతోంది. ఇప్పటి వరకు ఈ సినిమా గురించి టాలీవుడ్ లో పెద్దగా తెలియదు. కానీ ఈ ఒక్క పోస్టర్ తోనే టాలీవుడ్ అ-టె-న్షన్ మొత్తం తనవైపు మళ్లించుకున్నాడు సుహాస్. మంచి కథలు ఎంచుకునే ఈ హీరో.. ఈ మండాడిలో ఇంకెలా ఉంటాడో అని అంతా వెయిట్ చేస్తున్నారు.



# నానితో నటించడానికి నో చెప్పిన రష్మిక

హీరోల కెరీర్ విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. దానికి బిగ్ ఎగ్జాంపుల్ హీరో నాని.. ముందు అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేసి 'అష్టాచమ్మా' సినిమాతో తెలుగు ఇండస్ట్రీ లో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. కానీ నాని హీరోగా ట్రై చేస్తున్నా సమయంలో చాలా అవమానాలు ఎదుర్కొన్నారట . నువ్వు ఇండస్ట్రీలోకి సెట్ కావు.. నీ ఫేస్ కి అంత సీన్ లేదు ..ఇలా రకరకాలుగా మాట్లాడారట. అంతేకాదు నాని ఇండస్ట్రీలో హీరోగా సెటిల్ అయ్యి, హిట్స్ కొట్టిన తర్వాత కూడా చాలామంది హీరోయిన్లు ఆయన తో నటించాడిని నిరాకరించారట. ఇక ఓ హీరోయిన్ అయితే నానికి ఏకంగా మూడు సార్లు రిజెక్ట్ చేసిందట.

ఇంతకి ఆ హీరోయిన్ మరెవరో కాదు..రష్మిక మందన్నా. హా.. నేషనల్ క్రష్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రష్మిక నాని తో మూడుసార్లు సినిమా చేసే అవకాశం దక్కించుకుందట. కానీ మూడు సార్లు ఆమె ఆ సినిమా రిజెక్ట్ చేసిందట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ, సోషల్ మీడియాలో ఈ న్యూస్ బాగా వైరల్ అవుతోంది. ఇప్పుడు కనుక చూసుకుంటే నాని రష్మికకు మించిన స్థాయిలోనే క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. రీసెంట్‌గా 'హిట్ 3' మూవీతో నాని పేరు ఇండస్ట్రీలో మారుమ్రోగిపోతుంది. ఇది అందరికి సాధ్యం కాదు. కానీ నాని తన ట్యాలెంట్ తో సాదించుకున్నాడు. ఇప్పుడు నాని తో మూవీ అంటే ఏ హీరోయిన్ రిజక్ట్ చేసే ఛాన్స్ కూడా లేదు.

# స్టార్ బ్యూటీల సరసన మానుషీ చిల్లర్



వైఆర్ ఎఫ్ స్పై యూనివర్స్ లో భాగంగా తొలి మహిళా గుఢాచర్య చిత్రం ఆల్ఫా ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. అలియాభట్ , శర్వారీ వాఘ్ ప్రధాన పాత్రల్లో శివ్ రావెల్ ప్రతిష్టాత్మకంగా తెరకె క్కిస్తున్నారు. మునుపెన్నడు చూడని భారీ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతుంది. వైఆర్ ఎఫ్ బ్యానర్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. అలియా, శర్వారీ వాఘ్ సాహసోపేతమైన సన్నివేశాలతో అలరించడ ఖాయమంటూ ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది.రియలిస్టిక్ ఎక్స్ పీరియన్స్ అందించడం కోసం నటీమణులిద్దరు ఎక్కడా రాజీపడకుండా నటిస్తున్నారు. ఈ సినిమాకు హాలీవుడ్ స్టంట్ మాస్టర్లు పనిచేస్తున్నారు. అయితే ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో తాజాగా మానుషీ చిల్లర్ కూడా భాగమైంది. అమ్మడు ఇందులో ఓకీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. దీంతో మానుషీ పాత్ర ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది. అలియా, శార్వరీ పాత్రలపై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి.ఇద్దరు పోటా పోటీగా నటిస్తున్నారు. మరి మానుషీ పాత్ర తెరపై కనిపించినంతసేపైనా విజిల్స్ వేయించాలా? ఉంటుందా? అన్నది చూడాలి. ఈ బ్యూటీ టాలీవుడ్ కి సుపరిచితమే. మెగా వారసుడు వరుణ్ తేజ్ హీరోగా నటించిన ఆపరేషన్ వాలైంటైన్ లో హీరోయిన్ గా నటించింది. అదే అమ్మడికి తొలి తెలుగు సినిమా. కానీ ఆ సినిమా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. ఆ తర్వాత మళ్లీ తెలుగులో ఛాన్స్ రాలేదు.ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రం రెండు సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తోంది. మాలిక్%-, -%టెహ్రాన్ చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. తాజాగా ఆల్ఫాలో ఛాన్స్ అందుకోవడంతో మానుషీ పేరు బాలీవుడ్ లో జోరుగా మారుమ్రోగుతుంది. బాలీవుడ్ లో మానుషీ కెరీర్ సామ్రాట్ పృథ్వీరాజ్ తో మొదలైన సంగతి తెలిసిందే.

# శ్రీతేజ్ కోలుకోవడం కోసం మా కుటుంబం అంతా ఎదురుచూస్తోంది: అల్లు అరవింద్



అల్లు అర్జున్ సినిమా 'పుష్ప-2' సినిమా విడుదల సందర్భంగా జరిగిన దురదృష్టకర ఘటనలో గాయపడిన చిన్నారి శ్రీతేజ్‌ను సినీ నిర్మాత అల్లు అరవింద్ నేడు పరామర్శించారు. కొన్ని నెలల పాటు ఆసుపత్రిలో చికిత్స పొంది, ఇటీవలే డిశ్చార్జ్ అయిన శ్రీతేజ్... ప్రస్తుతం రీహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అల్లు అరవింద్ స్వయంగా రీహాబ్ సెంటర్‌కు వెళ్లి శ్రీతేజ్‌ను కలిసి, అతడి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ, శ్రీతేజ్ ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. "శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని మా కుటుంబం మొత్తం ఎదురుచూస్తోంది. చిన్నారి రోజురోజుకు కోలుకుంటున్నట్లు తెలియడం చాలా సంతోషంగా ఉంది. చికిత్సకు శ్రీతేజ్ బాగా సహకరిస్తున్నాడని వైద్యులు చెప్పారు. త్వరలోనే శ్రీతేజ్ పూర్తిగా కోలుకుని అందరిలాగే సాధారణ జీవితం గడుపుతాడని ఆశిస్తున్నాను" అని అల్లు అరవింద్ అన్నారు. శ్రీతేజ్ వైద్య ఖర్చుల నిమిత్తం ఇప్పటికే అల్లు అర్జున్ రూ. 2 కోట్లు అతని ఖాతాలో జమ చేసిన విషయాన్ని కూడా అరవింద్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్ తో పాటు మరో నిర్మాత బన్నీ వాసు కూడా ఉన్నారు. 'పుష్ప-2' సినిమా విడుదల రోజున హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన ప్రమాదంలో శ్రీతేజ్ తీవ్రంగా గాయపడిన సంగతి విదితమే. నెలల తరబడి ఆసుపత్రిలో చికిత్స పొందిన శ్రీతేజ్, కొద్ది రోజుల క్రితమే డిశ్చార్జ్ అయ్యాడు. అయితే, పూర్తిగా కోలుకోవడానికి మరికొంత సమయం పడుతుందని, అందుకోసమే అతన్ని రీహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించినట్లు వైద్యులు గతంలో వెల్లడించారు. అల్లు అరవింద్ తాజా పరామర్శతో శ్రీతేజ్‌కు అల్లు కుటుంబం అండగా నిలుస్తోందని మరోసారి స్పష్టమైంది

# దుల్కర్ సల్మాన్ 40వ సినిమా ప్రారంభం



దుల్కర్ సల్మాన్ హీరోగా, నహాస్ హిదాయత్ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మకమైన సినిమా 'ఐ యామ్ గేమ్' తిరువనంతపురంలో గ్రాండ్ పూజతో షూటింగ్ ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మానే తన స్వంత బ్యానర్ వేఫారర్ ఫిలిమ్స్‌పై నిర్మిస్తున్నారు. పూజ కార్యక్రమానికి ప్రధాన తారాగణం హాజరయ్యారు. అందులో ప్రముఖ నటులు యాంటోని వర్గీస్, తమిళ దర్శక-నటుడు మిస్కిన్ పాల్గొన్నారు. ఈ చిత్రానికి కథను సజీర్ బాబు, ఇస్మాయిల్ అబుబక్కర్, బిలాల్ మొయిదు అందించారు. డైలాగ్ రైటర్స్ గా ఆదర్ష్ సుకుమారన్, షహబాస్ రషీద్ పని చేస్తున్నారు. ఇది దుల్కర్ సల్మాన్‌కు 40వ చిత్రం కావడం విశేషం, అలాగే నహాస్ హిదాయత్ బ్లాక్‌బస్టర్ 'ఆర్‌డిఎక్స్' తర్వాత దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ కావడం మరో హైలెట్. తిరువనంతపురంలో చిత్రీకరణ మొదటి షెడ్యూల్ కొనసాగుతోంది. ఇది దుల్కర్ ఇప్పటి వరకు చేసిన మలయాళ చిత్రాలలో అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందుతోంది. ఇందులో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు ఉండబోతున్నాయి.